2nd pages111.qxd 5/20/2025 7:31 PM Page 1


Bhavya Sai
PHOTO & VIDEO FILMING
Event Photo & Videography
Best Price
Photos & Videos Delivered
with in 24 Hrs...
Press Events PRO in Vizag
CELL 9948511438

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

సాధ్యం కాదనే భావనను
మనసులోంచి
తొలగించుకోవడమే
విజయపథంలో వేసే
తొలి అడుగు
- టెన్నిసన్

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 198 విశాఖపట్నం, 21 మే 2025 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00




## ప్రపంచ రికార్డు సృష్టించేలా

# యోగా డే

- విశాఖలో లక్షల మందితో కలిసి ప్రధాని యోగాసనాలు
- మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్
- విశాఖ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డుల్లో కార్యక్రమాల నిర్వహణ
- ప్రజలు, అధికారుల భాగస్వామ్యంతో నేడు బీచ్ వద్ద ప్రాథమిక వేడుకలు
- అంతర్జాతీయ యోగా డే నిర్వహణపై జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సమీక్ష


**విశాఖపట్నం. విశాఖ సమాచారం:** ప్రపంచరికార్డు సృష్టించేలా 11వ అంతర్జాతీయ యోగా డేను తేదీ జూన్ 21న విశాఖ జిల్లాలో నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జూన్ 21న జరిగే యోగా డే కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాల్గొననున్నందున ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయేలా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం అంతర్జాతీయ యోగా డే కార్యక్రమ నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21 నుంచి జూన్ 21 వరకు 'యోగా మంత్' పాటించాలని, ఈ నెల రోజులు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో యోగా ప్రాక్టీస్ జరగాలన్నారు. ఇందుకోసం ప్రైవేటు వ్యక్తులు, శిక్షకులు, యోగా అసోసియేషన్లు, నిపుణులను భాగస్వాములను చేయాలని అధికారులను ఆదేశించారు. 'యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్' ను ఈ ఏడాది యోగా దినోత్సవ థీమ్‌గా ప్రభుత్వం తీసుకున్నదని, అందువల్ల జూన్ 21న నిర్వహించే ...(మిగతా 2లో)

## రైతాంగ సమస్యలపై

# క్యాబినెట్ సబ్ కమిటీ

- ఏపీఐఐసీకి 615 ఎకరాల కేటాయింపు
- 2,260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామకానికి ఆమోదం
- ఏపీ మంత్రి వర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు
- మద్యం స్కామ్‌పై పారదర్శకంగా విచారణ: సీఎం





**అమరావతి, విశాఖ సమాచారం:** వ్యవసాయ దిగుబడులు, గిట్టుబాటు ధరలు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైతులకు గిట్టుబాటు ధర దక్కేందుకు తీసుకోవా ల్సిన చర్యలపై క్యాబినెట్ సబ్ కమిటీ నిరంతర పర్యవేక్షణ చేస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఏపీ క్యాబినెట్ సమావేశంలో రైతాంగ సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వివిధ పంటల దిగుబడులు పెరిగాయని అధికారులు వివరించారు. అంతర్జాతీయ పరిణామాలు, దేశవిదేశాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా వివిధ పంటల ధరలపై ప్రభావం ఉందన్నారు. మిర్చి, పొగాకు, ఆక్వా, కోకో, చెరుకు, మామిడి వంటి పంట ఉత్పత్తుల ధరలు తగ్గడానికి గల కారణాలు ...(మిగతా 2లో)

## రేషన్ స్థానంలో నగదు బదిలీ!

### మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చ

**అమరావతి:** విశాఖ డిప్యూటీ మేయర్‌తో పాటు పలు చోట్ల ఛైర్మన్, ఉప ఛైర్మన్ ఎన్నిక వాయిదా సరికాదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులు ఇలాంటివి జరగకుండా బాధ్యత తీసుకోవాలని సూచించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం తాజా రాజకీయ అంశాలపై మంత్రులతో చంద్రబాబు చర్చించారు. బియ్యం ఇచ్చే రోజు తప్ప రేషన్ వాహనాల వల్ల ఉపయోగంలేదని మంత్రులు అభిప్రాయపడ్డారు. వికలాంగులు, వృద్ధులకు ఇళ్ల వద్దే రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. మిగిలిన వారికి రేషన్ ...(మిగతా 2లో)

# టీడీపీ 'మహానాడు'కు 19 కమిటీలు

- కడప వేదికగా ఈ నెల 27 నుంచి మూడు రోజుల పాటు నిర్వహణ
- చరిత్రలో నిలిచిపోయేలా భారీ ఏర్పాట్లు



మహానాడు ప్రాంగణంలో పనులను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర యాదవ్, రాంగోపాల్‌రెడ్డి, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు తదితరులు

**అమరావతి, విశాఖ సమాచారం:** 'మహానాడు' నిర్వహణకు టీడీపీ 19 కమిటీలను నియమించింది. పార్టీలోని ముఖ్య నేతలతో కమిటీని ఏర్పాటు చేసింది. పల్లా శ్రీనివాస్, బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో ఆహ్వాన కమిటీ.. నారా లోకేశ్ నేతృత్వంలో సమన్వయ కమిటీ ఏర్పాటు చేశారు. యనమల ఆధ్వర్యంలో తీర్మానాలు, అచ్చెన్న నేతృత్వంలో వసతి ఏర్పాటు, రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో సభ నిర్వహణ, బీసీ జనార్దన్‌రెడ్డి నేతృత్వంలో భోజనాల కమిటీలను ఏర్పాటు చేశారు. ఒక్కో కమిటీలో 10 నుంచి 20 మంది నేతలకు చోటు కల్పించారు.

**భారీ ఏర్పాట్లు :** చరిత్రలో నిలిచిపోయేలా మహానాడును నిర్వహిస్తామని కడప జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత వెల్లడిరచారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే క్యాడర్, నాయకుల కోసం అన్ని వసతులూ సిద్ధం చేశామన్నారు. ఈ నెల 27, 28, 28 తేదీల్లో కడపలోని పబ్బావరంలో నిర్వహించే టీడీపీ మహానాడు ఏర్పాట్లపై నిర్వహించిన సన్నాహాక సమావేశంలో మంత్రి మాట్లాడారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా తన ఆధ్వర్యంలో టీడీపీ మహానాడు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. గతంలో నిర్వహించిన మహానాడు కంటే చరిత్రలో నిలిచిపోయేలా కడప మహానాడును నిర్వహించడానికి కడప నాయకులు, కార్యకర్తల సమన్వయంతో, ఐక్యమంతో పనిచేస్తున్నారన్నారు. మూడో రోజుల పాటు నిర్వహించే మహానాడు కోసం అన్ని ఏర్పాట్లూ సిద్ధం చేశామన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రాకపోకలకు వీలుగా రూట్ మ్యాప్ రెడీ చేశామన్నారు.

**5 లక్షల మంది వచ్చే అవకాశం**

44వ టీడీపీ మహానాడుకు అయిదు లక్షల మంది క్యాడర్ వచ్చే అవకాశ ముందని ...(మిగతా 2లో)



## విశాఖ డిప్యూటీ మేయర్ పీఠం


# కూటమి వశం

జనసేన కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**విశాఖపట్నం, విశాఖ సమాచారం:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా కార్పొరేటర్ దల్లి గోవింద రెడ్డి ఎన్నికయ్యారని విశాఖ జాయింట్ కలెక్టర్, అదనపు మెజిస్ట్రేట్, ఎన్నికల ప్రెసైడిరగ్ అధికారి మయూర్ అశోక్ ప్రకటించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం మంగళవారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ...(మిగతా 2లో)

## ఉగ్ర లింకుల నేపథ్యంలో నిఘా మరింత పెంచాలి

### డీఐజీకి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవ్ వినతి



**విశాఖపట్నం విశాఖ సమాచారం:** విజయనగరం జిల్లాలో సిరాజ్ వ్యవహారం వెలుగు చూసిన నేపథ్యంలో ఉత్తరాంధ్ర ప్రాంతంలో నిఘా మరింతగా పెంచాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టిని మంగళవారం కలసి మాధవ్ వినతి పత్రాన్ని అందజేశారు. ప్రశాంతమైన ఉత్తరాంధ్రలో సిరాజ్ వ్యవహారంతో ఉత్తరాంధ్ర ప్రాంతానికి కూడా భద్రత కొరవడిరదనే భయాందోళనలు కలుగుతున్నాయన్నారు. సిరాజ్ వ్యవహారంలో లోతుగా దర్యాప్తు జరిపి ఈ వ్యవహారంలో సహకారం అందిస్తున్న వారి పై ఉక్కు పాదం మోపాలని, బంగ్లాదేశ్ నుండి ఉత్తరాంధ్రకు వస్తున్న రోహింగ్యాల పై నిఘా పెంచాలని కోరారు. విజయనగరంలో యువతను ...(మిగతా 2లో)

# జూన్ 1 నుంచి చౌకధర దుకాణాల్లోనే రేషన్



### వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే

**అమరావతి, విశాఖ సమాచారం:** జూన్ ఒకటో తేదీ నుంచి చౌకధర దకాణాల ద్వారానే రేషన్ సరఫరా చేస్తామని, 66 ఏళ్లు పైబడిన వృద్ధులకు డోర్ డెలివరీ చేస్తామని ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంగళవారం మంత్రివర్గ సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారధితో కలిసి నాదెండ్ల మనోహర్ మీడియాకు వెల్లడించారు. "29వేల చౌక దుకాణాల ద్వారా గతంలో బియ్యం సహా ఇతర సరకుల సరఫరా జరిగేది. గత వైకాపా ప్రభుత్వం ఎండీయూల పేరిట ఈ వ్యవస్థను నాశనం చేసింది. 9,260 మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్‌ల కోసం రూ.1860 కోట్లు వృథా చేశారు. లబ్ధిదారులు తమ ఇబ్బందులను ఎవరికీ చెప్పుకోలేక పోయారు. 30శాతం మందికి రేషన్ అందడం లేదని ఐవీఆర్ఎస్ సర్వేలో తేలింది. రేషన్ సరఫరాకు వాహనాలు వచ్చాక జవాబుదారీ తనం లేదు, సరకులు ఎటు వెళ్తున్నాయో తెలియదు. వందల సంఖ్యలో క్రిమినల్ కేసులు ఈ వాహనాల ఆపరేటర్‌లపై నమోదయ్యాయి. బియ్యం అక్రమ ...(మిగతా 2లో)

## ఏపీ ఐసెట్ ఫలితాలు విడుదల



**విశాఖపట్నం, విశాఖ సమాచారం:** రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీ ఐసెట్-2025 ఫలితాలు విడుదలయ్యాయి. ఐసెట్ పరీక్ష 34,131 మంది విద్యార్థులు రాయగా.. 32,719 మంది క్వాలిఫై అయ్యారు. ఈ పరీక్షలో 95.86శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. ఐసెట్‌లో అర్హత సాధించిన ...(మిగతా 2లో)

## ఉత్తరాఖండ్‌లో విరిగిపడిన కొండ చరియలు

- చిక్కుకుపోయిన వందలాది యాత్రికులు

**పితోరాగఢ్:** ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడ్డాయి. పితోరాగఢ్ జిల్లా సమీపంలో కైలాస్-మానసరోవర్ యాత్ర మార్గంలో మంగళవారం అవి విరిగిపడటంతో వందలాది యాత్రికులు చిక్కుకుపోయారు. వారితో పాటు స్థానికులు కూడా ఉన్నారు. ఆ మార్గాన్ని అందుబాటులోకి తెచ్చే విధంగా స్థానిక యంత్రాంగం ...(మిగతా 2లో)



2nd pages111.qxd 5/20/2025 7:31 PM Page 2



# తిరుమలలో యాంటీ డ్రోన్ టెక్నాలజీ



**తిరుమల, విశాఖ సమాచారం:** టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన మంగళవారం సమావేశమైన ధర్మకర్తల మండలి పలు కీలక నిర్ణతీసుకుంది. సమావేశం అనంతరం ధర్మకర్త మండలి నిర్ణయాలను ఈవో శ్యామలరావు మీడియాకు వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు తిరుమల కొండల్లో ఉన్న పచ్చదనాన్ని అటవీశాఖ ద్వారా 68.14 శాతం నుంచి 80శాతానికి పెంచేందుకు నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. అటవీ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు తితిదే రూ.4 కోట్లు ఇచ్చేందుకు పాలకమండలి ఆమోదం తెలిపిందన్నారు.

**ధర్మకర్తల మండలి నిర్ణయాలు :**

- టీటీడీ ఉప ఆలయాల సమగ్ర అభివృద్ధికి కమిటీ ఏర్పాటు
- తిరుమలలో 42 వీఐపీ అతిథి గృహాలు ఆధ్యాత్మిక పేర్లు మార్చారు. రెండు అతిథిగృహాల పేర్లు మార్చలేదు.. వాటికి టీటీడీ నే పేర్లు మార్చనుంది
- ఆకాశగంగ, పాపవినాశం, కాలికనడక మార్గాల్లో మెరుగౌన సౌకర్యాల కల్పనకు కమిటీ
- స్విమ్స్ ఆసుపత్రిలో 597 పోస్టుల భర్తీకి ఆమోదం
- ఒంటిమిట్ట ఆలయంలో నిత్య అన్నదానం చేయాలని నిర్ణయం
- తిరుమలలో యాంటీ డ్రోన్ టెక్నాలజీ వాడుకోవాలని నిర్ణయం
- తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, అమరావతి వెంకటేశ్వరస్వామి ఆలయం, నారాయణవనం కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, కపిలతీర్థం కపిలేశ్వరస్వామి ఆలయం, ఒంటిమిట్ట ఆలయాల అభివృద్ధి కోసం సమగ్ర బృహత్ ప్రణాళిక తయారీకి ప్రతిపాదనలు స్వీకరించాలని నిర్ణయం
- తిరుమలలోని బిగ్ క్యాంటీన్లు, జనతా క్యాంటీన్ల లైసెన్స్ ఫీజు నిర్ణయానికి ఆమోదం. భక్తులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పేరొందిన సంస్థలకు ఇవ్వాలని నిర్ణయం
- టీటీడీలో పనిచేస్తున్న అన్యమతస్తులను బదిలీ చేసేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు, స్వచ్ఛంద పదవీ విరమణకు చర్యలు తీసుకునేందుకు ఆమోదం
- తుళ్లూరు మండలం అనంతవరంలోని తితిదే ఆలయం అభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించేందుకు ఆమోదం
- శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన డీడీ నెక్ట్స్ లెవెల్ చిత్ర బృందంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయం

# భారత అండర్ కవర్ ఏజెంట్ల కోసం.. 'ఐఎస్ఐ' ఎరగా జ్యోతి మల్హోత్రా



**దిల్లీ:** పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ అరెస్టయిన హరియాణా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. భారత్‌లో అండర్‌కవర్ ఏజెంట్లను గుర్తించేందుకు పాకిస్థాన్ గూఢచర్య సంస్థ 'ఐఎస్ఐ' ఆమెను వినియోగించుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐఎస్ఐ హ్యాండ్లర్లతో ఆమెతో కోడ్ భాషలో మాట్లాడినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నాయి.

అలీ హసన్ అనే ఐఎస్ఐ హ్యాండ్లర్‌తో జ్యోతి మల్హోత్రా వాట్సప్‌లో చాటింగ్ చేసినట్లు దర్యాప్తులో గుర్తించారు. భారత అండర్‌కవర్ ఆపరేషన్స్ గురించి వీరిద్దరూ కోడ్ బాషలో మాట్లాడుకున్నారట. ఒక మెసేజ్‌లో అటారీ సరిహద్దు వద్ద ఎవరైనా అండర్‌కవర్ ఏజెంట్లను గుర్తించావా?అని హసన్ ఆమెను అడిగినట్లు దర్యాప్తు అధికారులు నిర్ధారించినట్లు సమాచారం. వీరి చాటింగ్‌లో 'ప్రోటోకాల్, అండర్‌కవర్' అనే పదాలను బట్టి.. భారత నిఘా సమాచారాన్ని దొంగలించేందుకు జ్యోతిని పాక్ 'ఐఎస్ఐ' వినియోగించుకున్నట్లు అర్థమవుతోంది.

**జ్యోతి-హసన్ మధ్య సంభాషణ జరిగిందిలా..**

**హసన్:** నువ్వు అటారీ వద్ద ఉన్నప్పుడు ఎవరికైనా ప్రత్యేక ప్రోటోకాల్ దక్కిందా?

**జ్యోతి:** లేదు.. ఎవరికీ అలాంటి ప్రోటోకాల్ కనిపించలేదు.

**హసన్:** ఎవరు ప్రోటోకాల్ పొందుతున్నారో గమనించు.. అండర్‌కవర్ ఏజెంట్లను గుర్తించేందుకు అదే సరైన మార్గం.

కోడ్ భాషలో ఉన్న సందేశాన్ని ఎన్‌క్రిప్ట్ చేసిన తర్వాత వీరి మధ్య సంభాషణను దర్యాప్తు అధికారులు తెలుసుకున్నారు. దీనిపై మరింత లోతుగా విచారణ జరుపుతున్నారు. జ్యోతి ఉద్దేశపూర్వకంగానే భారత నిఘా సమాచారాన్ని పాక్ ఐఎస్ఐకి ఇవ్వాలనుకుంటోందా? లేకపోతే ఆమెను ఎవరైనా మభ్యపెట్టి గూఢచర్యం కోసం వినియోగించుకుంటున్నారా? అనే దానిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

2023లో వైశాఖి ఫెస్టివల్ కోసం జ్యోతి తొలిసారి పాకిస్థాన్‌కు వెళ్లింది. అక్కడే ఆమెకు పాక్ హైకమిషన్ అధికారి డానిష్‌తో పరిచయం ఏర్పడింది. అతడితో తనకు ఎలాంటి సంబంధం లేదని తొలుత జ్యోతి బుకాయించినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత పొంతనలేని సమాధానాలు ఇస్తున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆమెను ఎన్ఐఏ, ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐబీ) అధికారులు ప్రశ్నిస్తున్నారు.



# విశాఖ డిప్యూటీ మేయర్ పీఠం కూటమి వశం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నిక నిర్వహించామన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం మే 19న డిప్యూటీ మేయర్ ఎన్నికకు జీవీఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో సభ్యులు సమావేశం అయినప్పటికీ కోరమ్ లేకపోవడంతో ఎన్నిక మే 20కి వాయిదా వేశామని ప్రెసైడిరగ్ అధికారి తెలిపారు. మంగళవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ మేయర్ గా దల్లి గోవిందరెడ్డి ఎన్నికయ్యారని తెలిపారు. జనసేనకు చెందిన గోవిందరెడ్డిని డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు పి.జి.వి.ఆర్ నాయుడు (గణబాబు) ప్రతిపాదించగా, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యుడు విష్ణుకుమార్ రాజు బలపరిచారని, ఎక్స్ అఫీషియో సభ్యులు, కార్పొరేటర్లు మొత్తం 59 మంది హాజరయ్యారన్నారు. డిప్యూటీ మేయర్ ఎన్నికకు కోరం సరిపోవడం, మరో అభ్యర్థి పోటీలో లేనందున గోవిందరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల ప్రెసైడిరగ్ అధికారి మయూర్ అశోక్ ప్రకటించారు. అనంతరం డిప్యూటీ మేయరుగా గోవిందరెడ్డితో ప్రమాణా స్వీకారం చేయించారు. గత ఎన్నికల్లో జనసేన తరపున 62 వ వార్డు నుంచి గోవిందరెడ్డి విజయం సాధించారు. ఈ సందర్బంగా కూటమి శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, కొణతాల రామక్రిష్ణ, వెలగపూడి రామకృష్ణబాబు, వంశీ క్రిష్ణ శ్రీనివాస్ యాదవ్, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, పి.గణబాబు, గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, కార్పొరేటర్లు, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు, అధికారులు, సిబ్బంది నూతన డిప్యూటీ మేయర్‌కు పుష్ప గుచ్చాలు అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికకు కూటమి ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు హాజరయ్యారు. జీవీఎంసీ మేయర్ పదవి ఇప్పటికే తెలుగుదేశం చేపట్టింది. దీంతో డిప్యూటీ మేయర్ పదవిని జనసేనకు కేటాయించారు. వైసీపీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌పై కూటమి కార్పొరేటర్లు ఇటీవల అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో డిప్యూటీ మేయర్ ఎన్నిక తప్పనిసరిగా మారింది.

# గాజాలో 14 వేల మంది చిన్నారులకు మృత్యు గండం - ఐరాస హెచ్చరిక



**ఇంటర్నెట్ డెస్క్:** ఇజ్రాయెల్ భీకర దాడులతో గాజాలో పరిస్థితులు పూర్తిగా మారాయి. అక్కడి ప్రజల జీవనం ప్రశ్నార్థంగా మారింది. ఇప్పటికే గాజాను అన్ని వైపులా నిర్బంధించిన ఇజ్రాయెల్ పరిమిత స్థాయిలో మాత్రమే మానవతా సాయానికి అనుమతిస్తోంది. దీంతో ఆ ప్రాంతంలో ఆకలి కేకలు మిన్నంటుతున్నాయి. ఈ పరిస్థితిపై స్పందించిన ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మానవతా సాయం ఇలాగే కొనసాగితే మరో 48 గంటల్లో 14 వేల మంది చిన్నారులు మరణించే అవకాశం ఉందంటూ హెచ్చరించింది. 11 వారాల క్రితం పాలస్తీనా భూభాగాన్ని ఇజ్రాయెల్ నిర్బంధించింది. అమెరికా, కెనడా, ఫ్రాన్స్, యూకే ఒత్తిడి చేయడంతో పరిమిత స్థాయిలో గాజాలోకి మానవతా సాయాన్ని ఇజ్రాయెల్ అనుమతిస్తోంది. "చిన్నారులతో సహా గాజా వాసులకు ఇటీవల ఐదు ట్రక్కుల మానవతా సాయం మాత్రమే అందింది. అక్కడి పరిస్థితి చాలా క్లిష్టంగా ఉంది. వారికి మరింత సాయం అవసరం. లేదంటే మరో 48 గంటల్లో 14 వేల మంది చిన్నారులు మృత్యువాత పడే అవకాశం లేకపోలేదు. అక్కడున్న చిన్నారులు, తల్లులు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు" అని ఐరాస ప్రతినిధి టామ్ ఫ్లేచర్ హెచ్చరించారు.

మానవతా సాయం విషయంలో ఇజ్రాయెల్ తీరును బ్రిటన్, ఫ్రాన్స్, కెనడాలు తీవ్రంగా ఖండించాయి. గాజాకు మానవతా సాయంపై తమ ఆంక్షలను వెనక్కి తీసుకోకపోతే తామంతా ఉమ్మడి చర్యలు తీసుకుంటామని హెచ్చరించాయి. తాజాగా ఇజ్రాయెల్ తీరుపై ఐరాస స్పందించింది. పోషకాహారంతో కూడిన 100 ట్రక్కుల మానవతా సాయాన్ని గాజాలోకి అనుమతించాలని.. చిన్నారుల ప్రాణాలు రక్షించేందుకు ప్రయత్నించాలని కోరింది.

# ఉగ్ర లింకుల నేపథ్యంలో నిఘా మరింత పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

తప్పు దోవ పట్టించి దుశ్చర్యలకు పాల్పడడం, లవ్ జిహాద్‌లను ప్రోత్సాహించే ముఠాలపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. అదేవిధంగా ఆవులు క్రయ, విక్రయాలు జరిపే ట్రేడర్స్‌పై పోలీసు యంత్రాంగం నిఘా పెంచాలని మాధవ్ కోరారు.

# ఏపీ ఐసెట్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.

**టాప్ 10 ర్యాంకర్లు వీరే..**

ఐసెట్‌కు మొత్తంగా 37,572మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో 94 పరీక్ష కేంద్రాల్లో మే 7న ఐసెట్ నిర్వహించగా.. 34,131మంది పరీక్షకు హాజరయ్యారు. ఐసెట్‌లో 32,719మంది క్వాలిఫై కాగా.. వీరిలో 15,176మంది అబ్బాయిలు, 17,543మంది అమ్మాయిలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మనోజ్ మేకా (విశాఖ) అత్యధిక మార్కులతో ఒకటో ర్యాంకు సాధించగా.. ఆ తర్వాత ర్యాంకుల్లో ద్వారకచర్ల సందీప్ రెడ్డి (వైఎస్ఆర్ కడప), ఎస్. కృష్ణసాయి (ఎన్‌టీఆర్ జిల్లా), వల్లూరి సాయిరాం సాత్విక్ (హైదరాబాద్), రేవూరి మాధుర్య (గుంటూరు), షేక్ బషీరున్నీషా (అనకాపల్లి), వి. అజయ్ కుమార్ (తిరుపతి), భీశెట్టి హరి వెంకట ప్రసాద్ (తూర్పుగోదావరి), ఎస్. గణేశ్ రెడ్డి (విశాఖపట్నం), మహేంద్ర సాయి చామా (తిరుపతి) నిలిచారు.

# ఉత్తరాఖండ్‌లో విరిగిపడిన కొండ చరియలు

(మొదటి పేజీ తరువాయి)

సహాయకచర్యలు ప్రారంభించింది. శిథిలాలను తొలగించేందుకు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ బృందం అక్కడకు చేరుకుంది. తాజా ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు వెల్లడించారు. పరిస్థితులు మెరుగుపడేవరకు యాత్రికులు అక్కడే ఉండాలని సూచించారు. ఐదేళ్లుగా నిలిచిపోయిన కైలాస్- మానస సరోవర్ యాత్రను ఈ ఏడాది జూన్ నుంచి తిరిగి ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం గత నెల అధికారికంగా ప్రకటించింది. జూన్ నుంచి ఆగస్టు వరకూ కొనసాగనున్న ఈ యాత్ర ఉత్తరాఖండ్, సిక్కింలలో ప్రారంభం కానుందని విదేశీ వ్యవహారాలశాఖ తెలిపింది. '50 మంది యాత్రికుల చొప్పున 5 బృందాలు ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్ నుంచి, 10 బృందాలు సిక్కిం నాథులా పాస్ నుంచి ఈ యాత్రకు తరలి వెళ్తాయి' అని వెల్లడించింది. యాత్ర కోసం దరఖాస్తులను kmy.gov.inలో సమర్పించవచ్చని, కంప్యూటర్ జనరేటెడ్ విధానం ఆధారంగా యాత్రికులను ఎంపిక చేస్తామని పేర్కొంది.

కొవిడ్ కారణంగా కైలాస పర్వతం, మానస సరోవర్ సరస్సు యాత్ర 2020లో ఆగిపోయింది. ఆ తర్వాత గల్వాన్ ఘర్షణల కారణంగా భారత్, చైనాల మధ్య సంబంధాలు దెబ్బతినడంతో యాత్ర పునరుద్ధరణ చర్యలు ముందుకు సాగలేదు. గతేడాది రష్యాలో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల భేటీ అనంతరం ఇరు దేశాల సంబంధాలను సాధారణ స్థితికి తెటచ్చే చర్యలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే కైలాస్- మానస సరోవర్ యాత్రను తిరిగి ప్రారంభిస్తున్నారు. సాక్షాత్తూ పరమశివుడు నివాసముంటాడని విశ్వసించే చోటు కైలాస పర్వతం. బ్రహ్మ ముహూర్తంలో దేవతలు స్నానమాచరించే ప్రాంతంగా విశ్వసించే మానస సరోవరం సరస్సూ అక్కడికి చేరువలోనే ఉంటుంది. టిబెట్‌లోని ఈ రెండు సుమనోహర పుణ్యక్షేత్రాలు హిందువులతో పాటు జైనులు, బౌద్ధులకూ అత్యంత పవిత్రమైనవి. ఏటా ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కైలాస-మానస సరోవర యాత్రలో పాల్గొంటారు.

# బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్‌లో మరో ముందడుగు



**దిల్లీ:** అహ్మదాబాద్-ముంబయి బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్‌లో భాగంగా మరో అడుగుపడింది. 300 కి.మీ. వంతెన పూర్తయిందని రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా వీడియో షేర్ చేశారు.దేశంలోనే తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టు అహ్మదాబాద్-ముంబయి మధ్య పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ రైలు కారిడార్ పొడవు 508.17 కిలోమీటర్లు. ఒకసారి ఈ రైలు సేవలు అందుబాటులోకి వచ్చాక అహ్మదాబాద్ నుంచి ముంబయి కేవలం 2.58 గంటల్లో చేరుకోవచ్చు. గుజరాత్‌లో మొత్తం 8 స్టేషన్లు ఉండగా.. మహారాష్ట్రలో నాలుగు స్టేషన్లు ఉన్నాయి.బుల్లెట్ ట్రైన్ తొలి ట్రయల్స్‌ను 2026లో చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ట్రయల్ రన్‌లో భాగంగా గంటకు 350 కి.మీ. వేగంతో బుల్లెట్ ట్రైన్ పరుగులు పెడుతుందని, ఇది విమానం టేకాఫ్ అయ్యే వేగంతో సమానమని తెలిపారు. అయితే, ప్రజలకు అందుబాటులోకి వచ్చాక గరిష్ఠంగా 320 కి.మీ. వేగంతో నడపనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ విలువ రూ.1.08 లక్షల కోట్లు. దీన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్మిస్తున్నారు.

# రైతాంగ సమస్యలపై క్యాబినెట్ సబ్ కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. వ్యవసాయ దిగుబడులు, గిట్టుబాటు ధరలు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. క్యాబినెట్ సమావేశంలో 45 నిమిషాలు వ్యవసాయరంగం, అన్నదాతల కష్టాలు, మార్కెటింగ్‌పై చర్చ జరిగింది. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

**పరిశ్రమలకు భూములు**

ముత్తుకూరులో ఏపీఐఐసీకి 615 ఎకరాలు కేటాయించేందుకు కేబినెట్ అనుమతిచ్చింది. ఇక్కడ పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. తాడిమర్రిలో అదానీ పవర్‌కు 500 మెగావాట్లు, కొండాపురంలో 1000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు భూ కేటాయింపునకు ఆమోదం తెలిపింది. ఎకరానికి రూ.5 లక్షల చొప్పున భూమి కేటాయించాలని కేబినెట్ నిర్ణయించింది.

కాగా, మంత్రివర్గ అజెండాలోని అంశాల తర్వాత తాజా పరిణామాలపై చంద్రబాబు చర్చించారు. మద్యం స్కామ్‌పై విచారణ పారదర్శకంగా జరుగుతోందని చెప్పారు. ఎవరూ తొందరపడి మాట్లాడి అనవసర వివాదాలను తావివ్వొద్దని మంత్రులకు సూచించారు. ప్రధాని ఆధ్వర్యంలో జరిగే యోగా డేను విజయవంతం చేయాలన్నారు.

**కేబినెట్‌లో ప్రధాన నిర్ణయాలు**

- 2,260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామకానికి కేబినెట్ ఆమోదం
- హైదరాబాద్‌లోని పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీని ఏపీకి తరలించే ప్రతిపాదనకు ఆమోదం
- విద్యార్థులకు కోచింగ్ ఇచ్చేందుకు స్టడీసెంటర్ల ఏర్పాటుకు అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీకి అనుమతి
- అమరావతి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా లీగల్ వర్సిటీ ఏర్పాటుకు ఆమోదం
- దుకాణాల ద్వారా రేషన్, ఇతర సరకులు ఇచ్చే ప్రతిపాదనపై కేబినెట్‌లో చర్చ
- భోగాపురం వద్ద 500 ఎకరాలు కేటాయించే మంత్రుల బృందం ప్రతిపాదనకు ఆమోదం
- ఏపీ లెదర్ ఫుట్‌వేర్ పాలసీ 4.0కి కేబినెట్ ఆమోదం
- పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదించిన 11 సంస్థలకు కేబినెట్ ఆమోదం
- రూ.30 వేల కోట్ల పెట్టుబడులు, 35 వేల ఉద్యోగాల కల్పనకు కేబినెట్ ఆమోదం

# టీడీపీ 'మహానాడు'కు 19 కమిటీలు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి సవిత తెలిపారు. రాయలసీమ నుంచి మూడు లక్షల వరకూ జన సమీకరణ చేపడుతున్నట్లు తెలిపారు. కడపలో మహానాడు నిర్వహణకు నిర్ణయించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. టీడీపీతోనే రాయలసీమ అభివృద్ధి సాధ్యమవుతుందని, మహానాడు వేదికగా రాయలసీమ అభివృద్ధికి సీఎం చంద్రబాబు మరిన్ని వరాలు కురిపించే అవకాశముందని చెప్పారు.

# జూన్ 1 నుంచి చౌకధర దుకాణాల్లోనే రేషన్

(మొదటి పేజీ తరువాయి)

రవాణా కోసం ఓ గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసుకున్నారు. 29వేల దుకాణాలకు 9వేల వాహనాలు సరిపోతాయా? దొంగలెక్కలు చూపి బియ్యం దారి మళ్లించారు. ఒక్కో వాహనానికి నెలకు రూ.27వేలు చొప్పున పౌరసరఫరాలశాఖ చెల్లిస్తోంది. చాలా అంశాలు పరిశీలించి వీటిని రద్దు చేయాలని నిర్ణయించాం. చౌక దుకాణాలు ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయి. జూన్ 1 నుంచి చౌక దుకాణాల ద్వారా మాత్రమే రేషన్ సరఫరా అవుతుంది. 9,260 వాహనాలు ఉచితంగా ఆయా లబ్దిదారులకు బదలాయించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది" అని నాదెండ్ల మనోహర్ వివరించారు.

# రేషన్ స్థానంలో నగదు బదిలీ!

(మొదటి పేజీ తరువాయి)

దుకాణాల ద్వారానే ఇకపై బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. వాహనాల ద్వారా రేషన్ సరఫరా వల్ల స్మగ్లింగ్‌కు అవకాశం ఇస్తూ పథకం దుర్వినియోగం జరుగుతోందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దుకాణంలో ఎప్పుడు కావాలంటే అప్పుడు రేషన్ తీసుకునే అవకాశం ఉంటుందని మంత్రులు తెలిపారు. రేషన్ స్థానంలో నగదు బదిలీ ప్రవేశ పెడితే ఎలా ఉంటుందనే దానిపై చర్చించారు. పొగాకు రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా శ్రీశైలం అభివృద్ధిపై మంత్రులతో సమాలోచనలు జరిపారు.

# ప్రపంచ రికార్డు సృష్టించేలా యోగా డే

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో యోగాభ్యాసానికి ఇది నాంది పలకాలని, ప్రతి ఒక్కరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. 'యోగాంధ్ర-2025' థీమ్‌తో ప్రచారం చేపట్టి ప్రజలను సన్నద్ధం చేసేందుకు నెలరోజుల పాటు ప్రజలకు యోగా పై శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా యోగా డేలో పాల్గొనే అంశంపై ప్రజల నుంచి రిజిస్ట్రేషన్లలు తీసుకోవాలని, అదే విధంగా స్కూళ్లు, కాలేజీల విద్యార్థులను, డ్వాక్రా మహిళలను, ప్రైవేటు ప్రభుత్వ సంస్థల ఉద్యోగులను, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను, ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్కే బీచ్‌లో దేశప్రధాని కార్యక్రమం, ప్రజల పాల్గొనే ప్రాంతాల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్కె బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు అన్ని చోట్లా ప్రజలు యోగాసనాలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్కే బీచ్ నుంచి పార్క్ హెూటల్ వరకు, అదే విధంగా పార్క్ హెూటల్ నుండి భీమిలి బీచ్ రోడ్ వరకు సుమారు 2.5 లక్షల మంది యోగాలో పాల్గొనేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆర్కే బీచ్, రుషికొండ, స్కూల్స్, క్రికెట్, పోలీస్, స్పోర్ట్స్, నావీ ప్రాంగణాలతో పాటు పలు ఖాళీ ప్రదేశాలను యోగా నిర్వహణకు గుర్తించామన్నారు. అంతర్జాతీయ యోగ డే విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లలో భాగంగా జిల్లాస్థాయిలో, మండల స్థాయిలో మరియు గ్రామ/ వార్డు స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు, డ్రోన్స్, డ్రిరకింగ్ వాటర్, అల్పాహారం, రవాణా సదుపాయం, వాహనాల పార్కింగ్, శానిటేషన్, టాయిలెట్స్, వాలంటీర్లు ఏర్పాటు, మెడికల్ టీమ్ ల ఏర్పాటు, అతిథులకు అకామిడేషన్, భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

**ప్రపంచరికార్డ్ నెలకొల్పాలి**

యోగా దినోత్సవాన్ని ప్రకటించి 10 ఏళ్లు పూర్తియిన సందర్భంగా, ప్రధాని పాల్గొనే 11వ అంతర్జాతీయ యోగ డే కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. 2023లో సూరత్‌లో 1.53 లక్షల మందితో ఒకే చోట అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరిపి వరల్డ్ రికార్డ్‌ను సాధించింది. సూరత్ తరహాలో విశాఖలోనూ యోగా దినోత్సవాన్ని నిర్వహించి... ఈసారి ఆ రికార్డును తిరగరాయాలని, అందుకు అధికారులు ప్రతిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో 2.50 లక్షల మందిని భాగస్వామ్యం చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్ల సమన్వయంతో ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు అక్కడ నుంచి విజయనగరం జిల్లా మీదుగా శ్రీకాకుళం వరకు సుమారు 5 లక్షల మందిని భాగస్వామ్యం చేస్తూ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డీసీపీలు మేరీ ప్రశాంతి, అజిత, రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ తో పాటు జిల్లా అధికారులు, యోగా టీచర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

2nd pages111.qxd 5/20/2025 7:31 PM Page 3



# 130 కిలోల గంజాయి పట్టివేత - ఒకరు అరెస్టు

## రూ. 6.5 లక్షల విలువైన గంజాయి మరియు కారు స్వాధీనం




**అనకాపల్లి/చీడికాడ, (విశాఖ సమాచారమ్ బ్యూరో):–** విశ్వసనీయ సమాచారం ఆధారంగా చీడికాడ ఎస్ఐ సతీష్ మరియు అతని బృందం చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో 130 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, ఒక నిందితుడిని అరెస్టు చేయడంలో విజయం సాధించారు. స్వాధీనమైన గంజాయికి మార్కెట్ విలువ సుమారు రూ.6,50,000/–గా అంచనా అని తెలిపారు.కేసు వివరాల్లోకి వెళితే అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలంలోని నుండి అక్రమంగా గంజాయి తరలింపు జరగబోతున్నదన్న సమాచారం పై కె.కోటపాడు ఇన్స్పెక్టర్ పైడుపు నాయుడు ద్వారా సమాచారం అందగా, చీడికాడ ఎస్ఐ సతీష్ తన బృందంతో కలిసి చర్యలు చేపట్టారు. నిందితుడు కాశీ తేజ (26), బయలుపూడి గ్రామానికి చెందినవాడు, తన కారు లో గంజాయిని ఖండివరం గ్రామ శివారులో దాచి, వర్షం వలన పోలీసుల నిఘా తక్కువగా ఉంటుందన్న నమ్మకంతో తరలించేందుకు యత్నించాడు.ఈ సమయంలో పోలీసులు అతని కారును అడ్డగించి డిక్కీ లో ఉన్న గంజాయిని ఈరోజు ఉదయం స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్‌గా ఉన్న కాశీ తేజ 26 సం., లను అరెస్టు చేశారు. అయితే అతనితో పాటు పైలట్‌గా ఉన్న ముగ్గురు నిందితులు తప్పించుకొని పారిపోయారు. పోలీసులు వారి కోసం గాలింపు కొనసాగిస్తున్నారు. దర్యాప్తులో ముందుకు వెళ్తున్న పోలీసులు 'ఫార్వర్డ్ లింక్స్' మరియు 'బ్యాక్ వర్డ్ లింకులను' గుర్తించి, త్వరలో మిగిలిన నిందితుల్ని కూడా అరెస్టు చేయనున్నారని కె.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.పైడపు నాయుడు తెలిపారు.ఈ విజయవంతమైన ఆపరేషన్‌లో పాలుపంచుకున్న ఎస్సై బి.సతీష్ మరియు వారి సిబ్బందిని జిల్లా పోలీసు అధికారులు అభినందించారు.

# సృజల స్రవంతి పథకం పనులను అడ్డుకున్న గ్రామస్తులు



**రావికమతం, (విశాఖ సమాచారమ్):–** మండలంలో తోటకూరపాలెం గ్రామంలో ప్రారంభించబోయే సృజల స్రవంతి పథకం పనులను తోటకూర పాలెం గ్రామస్తులు మంగళవారం తాసిల్దార్ బి వెంకటరమణ తోపాటు రెవిన్యూ, సర్వే సిబ్బందిని అడ్డుకున్నారు.తమ గ్రామ ప్రజలందరితో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్, ఆర్డిఓ మొదలగు జిల్లా స్థాయి అధికారులు వచ్చి ప్రజలతో నిర్ణయించుకున్న నిర్ణయాలను, వ్రాతపూర్వకంగా రాసి ఇచ్చిననాడే పనులకు అనుమతి ఇస్తామని,లేని పక్షంలో ఎక్కడ ఎటువంటి పనులు చేపట్టడానికి వీలులేదని గ్రామస్తులందరూ ముక్తకంఠంతో ఎదురు తిరిగారు. ఈ పథకం ద్వారా తాము సర్వం పోగొట్టుకుంటున్న తమకు న్యాయం జరిగే వరకూ పనులను ప్రారంభించడానికి వీలులేదని వారు హెచ్చరించారు. తమ పంట భూములు,తన గ్రామం, ఇల్లులు, మొత్తం పూర్తిగా సృజన స్రవంతి డ్యాములో పోయే పరిస్థితి ఉన్నందున తమ గ్రామానికి ప్రభుత్వం, అధికారులు తమకు న్యాయం చేసిన పిమ్మటే పనులను ప్రారంభించడం జరుగుతుందని అంతవరకు ఎటువంటి అధికారి తమ భూముల మీదకు రానివ్వమని హెచ్చరించారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ బి. వెంకటరమణ తాము సృజన స్రవంతి పథకానికి సంబంధించి గ్రామాన్ని, అలాగే భూములను పరిశీలించడానికి మాత్రమే రావడం జరిగిందని, తదుపరి జిల్లా ఉన్నతాధికారులు వచ్చి ప్రజలందరితో సమావేశమయ్యి తగు నిర్ణయాలు తీసుకున్న తర్వాతనే పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. దీంతో సచివాలయం ముందు గ్రామస్తులు నిరసన చేపట్టారు. ఆగ్రహించిన రైతులు తమ గృహాలు, పొలాలు మొత్తం పోగొట్టుకొని చెట్లు క్రింద పిల్లలు, వృద్ధులు,వికలాంగులు, మహిళలు, చెట్లు కింద జీవించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. సుమారు 6000 జనాభా కలిగిన గ్రామస్తులందరూ ఎక్కడ తలదాచుకోవాలని ప్రశ్నిస్తున్నారు. ముందుగా తమ గ్రామస్తులందరకు కోరిన ప్రదేశంలో గృహాలు నిర్మించి, మా యొక్క పంట పొలాలన్నింటికీ తగిన సొమ్ము చెల్లించి ప్రజల అభిప్రాయం మేరకు మాత్రమే పనులు చేపట్టాలని, ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దీంతో రెవిన్యూ సిబ్బంది ఏమీ చేయలేని పరిస్థితిలో వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# అరకు సర్కిల్ పరిధిగల పోలీస్ స్టేషన్లను ఇన్స్పెక్షన్ చేసిన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్



**అకులోయ, (విశాఖ సమాచారమ్):–** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ అరుకు సర్కిల్ పరిధిగల అరకు వేలి డుంబ్రిగూడ అనంతగిరి మరియు అరకు సర్కిల్ ఆఫీస్ లలో ఇన్స్పెక్షన్ చేసి రికార్డ్స్ లను తనిఖీ చేసి పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేయాలని అలాగే గంజాయి ఈ సర్కిల్ పరిధి నుండి రవాణా ఎట్టి పరిస్థితుల్లో జరగకూడదని గంజాయిని ఉద్దేశించి వాహనాలను ప్రతిరోజు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని గ్రామాలలో సందర్శించి ప్రజలకు చెడిపి చిల్లంగి, మూఢ నమ్మకాల గురించి అవగాహన కల్పించాలని ఎస్పీ గారు తెలియపరిచినారు ఈ యొక్క ఇన్స్పెక్షన్ లో పాడేరు డిఎస్పి, అరకు సర్కిల్ సిఐ ఎల్ హిమగిరి, అరకు ఎస్సై జి.గోపాల్ రావు, అనంతగిరి ఎస్సై శ్రీనివాస రావు, డుంబ్రిగూడ ఎస్ఐ పాపి నాయుడు పాల్గొన్నారు.

# వృద్ధ మహిళపై దాడి చేసి ఆభరణాలు అపహరించిన ముగ్గురు నిందితులు అరెస్ట్



**అనకాపల్లి/నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్ బ్యూరో):–** నర్సీపట్నం పట్టణంలోని శరదా నగర్‌లో ఒంటరిగా నివసిస్తున్న వృద్ధ మహిళ ఇంట్లోకి చొరబడి, ఆమెపై దాడి చేసి, బంగారు, వెండి ఆభరణాలను అపహరించిన ముగ్గురు నిందితులను అనకాపల్లి జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. ఫిర్యాదుదారు రల్లపల్లి వెంకట లక్ష్మి (76), స్వర్గీయ సుందరరావు భార్య, బ్రాహ్మణ కులానికి చెందిన ఈ గృహిణి, నర్సీపట్నం టౌన్‌లోని శారద నగర్ 1వ లైనులో ఎల్ఐసి భవనానికి వెనుక భాగంలో నివాసం ఉంటున్నారు అని తెలిపారు. నిందితుల వివరాలు వులబాల విజయకుమార్ (22), వృత్తి: కార్మికుడు (రాజేశ్వరి టెంట్ హౌస్), నివాసం శారదానగర్, 1వ లైన్, నర్సీపట్నం, కెళ్ల సతీష్ (20), వృత్తి: కార్మికుడు (రాజేశ్వరి టెంట్ హౌస్), నివాసం సరదా నగర్, నర్సీపట్నం,పత్రి నారాయణమ్మ (46), వృత్తి హౌస్ మెయిడ్, ఎ–1 తల్లి, నివాసం శరదా నగర్, నర్సీపట్నం చెందిన వారిని,దొంగతన ఘటన వివరాలు ఈ విధంగా తెలిపారు.సుమారు ఒక వారం క్రితం, నిందితురాలు ఎ–3 ఫిర్యాదుదారికి మోపింగ్ స్టిక్ తీసుకురావడంలో సహాయపడే నిమిత్తం ఇంటికి వచ్చారు. నాలుగు రోజుల తరువాత, ఆమె కోడలు అయిన ఎ–1ని ఫిర్యాది ఇంటికి తీసుకెళ్లి ఇంటి పరిసరాలను గమనించారు. ఈనెల 16వ తేదీన సాయంత్రం 5:30 గంటలకు ప్రణాళిక ప్రకారం ఎ–3 మోపింగ్ స్టిక్ తో ఫిర్యాది ఇంటికి వచ్చి మాట్లాడుతుండగా, అదే సమయంలో ఎ–1 మరియు ఎ–2 ఇంటి వెనుక ద్వారం ద్వారా ప్రవేశించి, మంచం కింద దాక్కొన్నారు. రాత్రి 8:30 ప్రాంతంలో ఫిర్యాది టీవీ చూస్తుండగా, ఎ–2 ఆమె నోరు మూసి నేలపైకి లాగి బంగారు గొలుసు, పాగడాల గొలుసు లాక్కొన్నాడు.స్పృహ తప్పిన ఫిర్యాది చేతి నుండి 08 బంగారు బాంగిల్స్, బంగారు రింగ్ మరియు తాళపు కప్పులో ఉన్న వెండి దీప కుందుల జోడు తీసుకున్నారు.చోరీ చేసిన ఆభరణాలను ఎ–3 కు అప్పగించి, ఆమె వాటిని పాలిథిన్ కవర్‌లో పూల కుండిలో దాచింది. అనంతరం ముగ్గురు కలిసి తుని వెళ్లి ఆ ఆభరణాలు విక్రయించే యత్నం చేశారు. మంగళవారం రోజున మధ్యాహ్నం 12:00 గంటలకు బలిఘట్టం టి–జంక్షన్ వద్ద ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పర్యవేక్షణలో, సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మరియు బృందం, క్లూస్ టీమ్ అందించిన ఆధారాలతో నిందితులను విచారించి, దొంగిలించిన మొత్తం ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న ఆస్తి వివరాలు ఈ విధంగా తెలిపారు.బంగారు ఆభరణాలు (మొత్తం: 10 తులాలు),బంగారు గొలుసు – 3 తులాలు,బంగారు బాంగిల్స్ (08) – 7 తులాలు బంగారు రింగ్ – తులం,వెండి ఆభరణాలు వెండి దీపం కుందులు (జోడు) – 19.370 తులాలు పోలీసుల కార్యచరణ వల్ల వృద్ధ మహిళకు జరిగిన నష్టాన్ని పూర్తిగా పునరుద్ధరించగలిగారు. అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ ప్రజల రక్షణకు నిబద్ధతతో పనిచేస్తుందని తెలియజేస్తూ, సంఘటనపై మరింత విచారణ కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఈ చోరీ కేసులలో దర్యాప్తు మరియు నిందితుల ను అరెస్టు చేసిన అధికారులకు జిల్లా ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ కె.అప్పలనాయుడు, ఎస్సై పి.రమేష్, నర్సీపట్నం టౌన్ ఇన్స్పెక్టర్ జి.గోవిందరావు మరియు ఎస్సైలు జి.ఉమామహేశ్వర రావు, జె.రమేష్, ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ టీ.విజయ, క్లూస్ టీం లక్ష్మీ నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో వరుస చోరీల కేసుల పరిష్కారంలో కీలక విజయాన్ని సాధించిన జిల్లా పోలీసులు : ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):–** అనకాపల్లి జిల్లా పోలీసులు 2025మే నెల, 20 వ తేదీన, అనకాపల్లి మండలం, మార్టూరు జంక్షన్ వద్ద ఇటీవల కాలంలో వరుసగా ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని అనకాపల్లి రూరల్ పోలీసులు అరెస్టు చేసి, మొత్తం 5 కేసులలో దొంగతనం కు గురైన 7.5 తులాల బంగారం, 28 తులాల వెండి, కెనాన్ కెమెరా మరియు రూ.1,500/– నగదు, మొత్తము సుమారు రూ.8 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది అని,ఈ కేసులలో ఒక నిందుతుడిని అరెస్ట్ చేసి, రిమాండ్ కి తరలించడం జరిగినది అని పత్రికా సమావేశంలో తెలిపారు.

ఈ నిందితుడు అనకాపల్లి జిల్లాలోని తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేస్తూ, పగటి వేళ దొంగతనాలకు పాల్పడేవాడు. నేరస్థలం లో దొరికిన ఆనవాళ్ళు ఆధారంగా, నేరాల చరిత్రతోపాటు ఆధునిక సాంకేతిక పద్ధతులు వినియోగించి నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేయడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు విజయవంతమయ్యారు అని ఆయన తెలిపారు.

నిందితుల వివరాలు ఐన చౌడువాడ దేముడు నాయుడు( నాయుడు), తండ్రి పేరు నూకరాజు, 27సం.లు, కాపు కులం, ఎలక్ట్రికల్ మరియు ప్లంబింగ్ వర్క్, ఎన్/ఓ కొత్తూరు ముత్యాలమ్మపాలెం గ్రామం, దేవరాపల్లి మండలం, అనకాపల్లి జిల్లా ఆర్/ఓ సింహగిరి కాలనీ, గాజువాక విశాఖపట్నం,

నిందితుడు, చిన్ననాటి నుంచి తండ్రి



మృతి కారణంగా జులాయిగా తిరుగుతూ, చెడు వ్యసనాలకు బానిసై, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి చర్యలకు లోనై తన స్నేహితులతో కలిసి ఈ చోరీలకు పాల్పడ్డాడు. పలు కేసులలో దొంగలించిన బంగారాన్ని అతని గ్రామమైన దేవరాపల్లి లో దాచి ఈ దినం అనకాపల్లి లో అమ్మటానికి వెంకన్నపాలెం మీదుగా అనకాపల్లి వస్తూ ఉండగా నిఘా పెట్టి అనకాపల్లి రూరల్ పోలీస్ వారు మార్టూరు జంక్షన్ వద్ద పట్టుకున్నారు. ప్రస్తుతం చోరీలు జరిగిన స్టేషన్లు అనకాపల్లి రూరల్‌లో – 2, చోడవరంలో – 1, సబ్బవరం– 2 , మొత్తం 5 కేసులు నమోదు కాగా,నిండుతుడి పై ఉన్న పాత కేసులు :

గాజువాక పోలీస్ స్టేషన్ లో క్రైమ్. నెం. 990/2022 యు/ఎస్ 354ఎ,354 డి, 506 ఐ పి సి కేసు,దువ్వాడపోలీస్ స్టేషన్ లోక్రైమ్. నెం. 02/2024యు/ఎస్ 454,380 ఐ పి సి కేసు.

దువ్వాడపోలీస్ స్టేషన్ లోక్రైమ్. నెం. 11/2024యు/ ఎస్454,380 ఐ పి సి కేసులు ఉన్నాయి అని,ఈ కేసును జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా దిశానిర్దేశనలో, అదనపు ఎస్పీ క్రైమ్స్ ఎల్.మోహన రావు పర్యవేక్షణలో, అనకాపల్లి ఇంచార్జ్ డిఎస్పీ బి.మోహన రావు, ఆధ్వర్యంలో అనకాపల్లి రూరల్ సీఐ జి.అశోక్ కుమార్, అనకాపల్లి రూరల్ ఎస్సై జి.రవికుమార్, సెంట్రల్ క్రైం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు, ఎస్సైలు పి.రమేష్, చోడవరం సీఐ పి.అప్పలరాజు ల బృందాలుగా ఏర్పడి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ఛేదించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "ఇలాంటి సంఘటనలు ప్రజలలో భయం కలిగించకుండా, అప్రమత్తతతో ఉండాలని సూచిస్తున్నాము. అనుమానస్పద వ్యక్తులను ప్రశ్నించడం, తమ ఇంట్లో విలువైన డబ్బు, బంగారం మరియు విలువ గలవి బ్యాంకు లాకర్లో భద్రపరుచుకోవాలన్నారు. తమ ఇళ్లకు తాళాలు వేయడమే కాకుండా, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం, బయటి ప్రాంతాలకు వెళ్ళేవారు స్థానిక పోలీసులతో కలిసి ఎల్.హెచ్.ఎం.ఎస్ (లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం) సేవలు వినియోగించుకోవాలన్నారు. నేరాలపై కఠినంగా వ్యవహరించడమే కాకుండా, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు."

ఈ మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అదనపు ఎస్పీ శ్రీ ఎల్.మోహన్ రావు, అనకాపల్లి సబ్ డివిజన్ ఇంచార్జ్ డిఎస్పీ శ్రీ బి.మోహనరావు ఇతర అధికారులు సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ మండల అధ్యక్ష పదవి కోసం ఆశావహులు

## ఎవరికి వారు ప్రయత్నాలు ముమ్మరం
## రేసులో డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోరుకొండ రవి కుమార్

**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):–** బుచ్చయ్యపేట మండల టిడిపి అధ్యక్ష పదవి కోసం ఆశావహులు ఎవరికి వారు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. పార్టీ అధికారంలో ఉండటంతో మండల టిడిపి అధ్యక్ష పదవికి డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం మండల శాఖ అధ్యక్షుడిగా మాజీ జడ్పిటిసి గోకివాడ కోటేశ్వరరావు కొనసాగుతున్నారు. వరుసగా మూడు దఫాలుగా ఆయనే కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్త వారికి అవకాశం కల్పించేందుకు పార్టీ పెద్దలు నిర్ణయించారు. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఇప్పటికే మండల శాఖ కార్యవర్గాన్ని ప్రకటించాల్సి ఉంది. పార్టీలో అంతర్గత కలహాలు, గ్రూపుల కారణంగా మండల టిడిపి అధ్యక్షుడి ఎంపికలో జాప్యం కొనసాగుతుంది. ఈ స్థానం కోసం టిడిపిలో సీనియర్లు, జూనియర్లు పోటీ పడుతున్నారు. రేసులో ఎల్బీపురం మాజీ సర్పంచ్ తమరాన దాసు, డిసిసిబి మాజీ డైరెక్టర్ కోరుకొండ రవికుమార్,మాజీ ఎంపీపీ ఎంవీవి సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి వియ్యపు అప్పారావు, ఆర్ భీమవరం మాజీ సర్పంచ్ మలిరెడ్డి బుజ్జి, నీలకంఠాపురం మాజీ సర్పంచ్ కోట సత్యనారాయణ వున్నారు. వీరిలో కోట సత్యనారాయణకు తురకలపూడి పిఎస్ఎస్ పదవి ఇవ్వనున్నారు. మిగిలిన వారిలో బీసీ



వర్గానికి ఇవ్వాల్సి వస్తే తమరాన దాసుని, కాపు సామాజిక వర్గానికి ఇవ్వాల్సి వస్తే కోరుకొండ రవికుమార్ ని ఈ పదవి వరించే అవకాశం ఉంది.దాసు గతంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా, ఎంపీటీసీగా పని చేశారు.ఆవిర్భావం నుండి టీడీపీలోనే ఉత్సాహంగా పనిచేస్తున్నారు. అదేవిధంగా కాపు సామాజిక వర్గానికి చెందిన యువ నాయకుడు డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోరుకొండ రవికుమార్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తుంది.ఈయన పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి నుండి జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు.ఆర్థికంగా నష్టపోయారు.నాటి అధికార పార్టీ నుండి ఎంత ఒత్తిడి వచ్చినా పోటీ నుండి తప్పుకోలేదు.వివాద రహితుడు సౌమ్యుడుగా రవికుమార్ కి ఎర్రవాయి ప్రాంతంలో గుర్తింపు ఉంది. అదేవిధంగా యాదవ సామాజిక వర్గానికి చెందిన మాజీ జడ్పిటిసి వియ్యపు అప్పారావు, కాపు సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపీపీ,సీనియర్ నేత ఎంవివి సత్యనారాయణ ఈ పదవిని ఆశిస్తున్నారు. ఈమేరకు పార్టీ పెద్దలు ముఖ్య నాయకుల నుండి అభిప్రాయ సేకరణ చేస్తున్నారు.ఒకటి రెండు రోజుల్లో మండల శాఖ కార్యవర్గాన్ని ప్రకటించనున్నారు. అధికార పార్టీ అధ్యక్షుడిగా ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారో వేచి చూడాలి. టీడీపీప్రతి పక్షం లో వున్నపుడు పార్టీకి అండగా వుంటూ అధిష్టానం వర్గం ఏ పనిచెప్పిన నిస్వార్థంగా సేవలు అందించిన కోరుకొండ రవికుమార్ ను మండలటీడీపీ అధ్యక్షులు గా పేరు నిర్ణయం చెయ్యాలని మెజారిటీ సభ్యులు అభిప్రాయం అంతే కాక వైసీపీ అధికారం లో వున్నప్పుడు టీడీపీ జడ్పీటీసీ గా పోటీలో ఉండుటకు ముందుకు రాలేకపోయే సందర్భములో రవి తను సొంతనిధులు ఖర్చు చేసి గట్టి పోటీలో వుంటూ తన ఎంపీటీసీ సెగ్మెంట్ టీడీపీ కైవసం చేసుకుంది, రాజకీయం గా పేరు పొందిన కోరుకొండ కుటుంబం లో రవి ఎప్పుడు పార్టీ కార్యక్రమం ల్లో చురుగ్గా పాలొంటారని కాపు సామాజిక వర్గం అయిన రవి మండలటీడీపీ పగ్గాలు ఇవ్వాలని ముక్తకంఠం తో తెలుగు తమ్ముళు కోరుకుంటున్నారు, గతంలో డీసీసీబీ డైరెక్టర్ గా రైతులు కు మంచిగా సేవలు అందించడం లో రవి పాత్ర మరువలేనిది

# 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులందరినీ ఓటర్లుగా చేర్చాలి

## జిల్లా ఎన్నికల అధికారి వై. సత్యనారాయణరావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):–** 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులందరినీ ఓటర్లుగా చేర్చాలని జిల్లా రెవిన్యూ అదికారి మరియు ఉప జిల్లా ఎన్నికల అధికారి వై. సత్యనారాయణరావు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నెలవారీ సమావేశం కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా తయారీలో, ఎన్నికల ప్రక్రియ పారదర్శక నిర్వహణలో రాజకీయ పార్టీల సూచనలు, సలహాలు అందించాలని తెలిపారు. ఓటరు జాబితాకు సంబంధించిన అభ్యంతరాలుంటే తెలియజేయాలని జిల్లా రెవిన్యూ అధికారి తెలిపారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ఓటరు జాబితాలో 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులను కొత్త ఓటర్లుగా చేర్చడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులందరినీ ఓటర్లుగా చేర్చుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాలేజీలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, కాలేజీల ప్రిన్సిపాల్ ద్వారా కాలేజీలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్లుగా చేర్చాలని తెలిపారు.

ఈ సమావేశంలో ఎలక్షన్ సెక్షను సూపరింటెండెంటు ఎస్.ఎస్.వి. నాయుడు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బి. శ్రీనివాసరావు, బి.జె.పి. ప్రతినిధి పి.నాగేశ్వరరావు, ఆప్ పార్టీ ప్రతినిధి కె.హరినాధబాబు, ఐఎన్ సి ప్రతినిధి కె.వి. సత్యనారాయణ, సి.పి.ఎం.ప్రతినిధి జి.శ్రీరామ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

## లేకపోతే ఉద్యమం ఆగదు : సిఐటియు మండల కన్వీనర్ వజ్రపు సత్యవతి




**రావికమతం, (విశాఖ సమాచారమ్):–** తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చే అంతవరకు తమ ఉద్యమం ఆగబోదని రావికమతం మండల సిఐటియు మండల కన్వీనర్ వజ్రపు సత్యవతి హెచ్చరించారు. ఈ సందర్భంగా రావికమతం మండల సిఐటియు మండల కన్వీనర్ వజ్రపు సత్యవతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రావికమతం మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ఆటో కార్మికులు, ముఠా కార్మికులు, అసంఘటితక అసంఘటిత కార్మికులు, పంచాయితీ కార్మికులు,,పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా మండలం కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను మానుకోవాలని ఆమె దుయ్యబట్టారు. అలాగే లేబర్ కోడ్ను తక్షణమే రద్దు చేయాలని, ఎఫ్‌సి స్కీం వర్కర్లు అందరికీ 26000 రూపాయలు కనీస వేతనం చెల్లించాలని, ముఠా కార్మికులకు సమగ్ర చట్టం తయారుచేసి వేతనాలు అమలు చేయాలని, పంచాయతీ కార్మికులకు బకాయిలు లేకుండా వేతనాలు చెల్లించాలని ఆమె తెలిపారు. అలాగే వారికి గౌజులు, మా స్కు లు, కాళ్ళకి బూట్లు, వాళ్ల పని ప్రదేశాలకి వెళ్ళినప్పుడు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.

అసంఘటిత కార్మికులందరికీ సమగ్ర చట్టం తయారుచేసి కనీస వేతనం అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, ముఠా కార్మికులు, పంచాయతీ కార్మికులు, ఆటో కార్మికులు, పీహెచ్ సి లీడర్ ఎస్.లక్ష్మి, కే.సంధ్య,వై లక్ష్మి, ముఠా కార్మికులు ఎం అప్పారావు, పంచాయతీ కార్మికులు అర్జున, పాల్గొన్నారు.

# కోడూరు భూపరిహారం పై విచారణ చేపట్టాలి: సిపిఎం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):–** అనకాపల్లి మండలంలోని కోడూరు సర్వే నెంబర్ 20 లో 31.38 ఎకరాలకు రూ.20 లక్షలు చొప్పున చెల్లించిన భూపరిహారం పై బహిరంగ విచారణ చెపట్టాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. అనకాపల్లి సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండలం కన్వీనర్ గంటా శ్రీరామ్ మాట్లాడుతూ పరిహారం చెల్లింపు లో అక్రమాలకు పాల్పడిన, వారికి సహకరించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, జమ చేసిన నగదును తిరిగి రాబెట్టాలని డిమాండ్ చేసారు. బినామీలను సాగుదార్లుగా నమోదుచేసి ప్రజాధనం దుర్వినియోగం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించింది. పరిహారం చెల్లింపు అక్రమాలపై రెవెన్యూ అధికారులు అధికార ప్రతిపక్ష పార్టీ ఏకమై ఈ కుంభం చేసారన్నారు. దీనిపై టిడిపి, జనసేన, బిజెపి, వైసిపి మౌనం విడాలని కోరారు. ఏపీఐఐసీ భూముల్లో సాగుదార్ల పేర్లను నమోదుచేసి పరిహారం చెలించి అవినీతిని ప్రోత్సహించడం సరికాదు. ఈ అవినీతి, అక్రమాల్లో బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఈకార్యక్రమంలో బి.ఉమామహేశ్వరరావు, అల్లు రాజు, కాళ్ళ తేలయ్యబాబు, తదితరులు పాల్గొన్నారు.

2nd pages111.qxd 5/20/2025 7:31 PM Page 4



విశాఖ సమాచారమ్
బుధవారం 21-5-2025

# జనాభా లెక్కలతో పాటు కులగణన

భారతదేశం బ్రిటిష్ వారి ఆధీనంలో ఉన్నప్పుడు 1931లో జనాభా లెక్కలతో పాటు కులాల వారీగా లెక్కలు తీశారు. 94 సంవత్సరాల అనంతరం మొదటి సారిగా భారత ప్రభుత్వం ఈసారి జనాభా లెక్కలతో పాటు కులగణను కూడా చేపడుతామని ప్రకటించింది. ఈ కులగణన సమాజం ఆర్థికంగా, సామాజికంగా బలంగా మారుతుందని, దేశ ప్రగతికి ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగటానికి ఉపయోగపడుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2021 లో జరగాల్సిన జనాభా లెక్కల సేకరణ ఇంకా జరగలేదు. ఈ లెక్కల్లో జరగబోయేది ఏమిటి..? వెనుక బడిన సమూహాలు పెరుగుతయా? విభజన మరింత పెరుగుతుందా ? బీహార్‌లో కులగణల లోచేపట్టగా, అక్కడి అట్టడుగు వర్గాలలో గతంలో ఉన్నవారికంటే ఎక్కువ ఉన్నట్లు లెక్కలు తేలితే ప్రభుత్వం వారి రిజర్వేషన్ కోటాను పెంచవచ్చు. 2023లో చాలా రాష్ట్రాల్లో కుల సర్వేలు నిర్వహించారు. గతంలో కంటే అణగారిన కులాలలో చాలా ఎక్కువ మంది ఉన్నారని తేలింది. 2014లో తెలంగాణ ప్రభుత్వం ఒక రోజు సర్వే పేరిట రాష్ట్రమంతటా సెలవుదినంగా ప్రకటించి, అందర్నీ ఇళ్లలోనే ఉండాలనే నిబంధన విధించి, ప్రభుత్వ ఉద్యోగులతోనే సమగ్ర సర్వే ఒకటి నిర్వహించింది. కానీ దాని ఫలితాన్ని బహిర్గత పరచలేదు. ఆ డేటాను దేనికి వాడుకున్నారో కూడా చెప్పలేదు. 2014 అనంతరం తెలంగాణలో మరో మూడు సర్వే లు జరిగాయి. అన్నీ సమగ్రమని చెప్పినా నిజానికి అన్ని అసమగ్రమే. గణాంకాలు ఒకదానితో మరొకటి సరిపోలక వివాదాస్పదమైంది.

ఇంటి పన్ను, కరెంటు బిల్లు, వాటర్ బిల్లు కచ్చితంగా అన్నీ ఇళ్ళలో వసూలు చేసే ప్రభుత్వాలు కులగణనను ఆ స్థాయిలో ఎందుకు చేయలేకపోతున్నాయి ? గతంలో ఇలాంటి సర్వే లు ప్రభుత్వ ఉద్యోగులు చేసేవారు. ఇప్పుడు అంతా ఔట్ సోర్సింగే. ఒక ప్రధాన కాంట్రాక్టర్.. అతని కింద మరో సబ్ కాంట్రాక్టర్.. వారి కింద ఎలాంటి యోగ్యత లేని పేరుకూడా సరిగ్గా రాయలేని ఎమ్యూనరేటర్లు. ఎమ్యూనరేటర్లు ప్రతి ఇంటికి తిరగకుండా అక్కడక్కడ పని చేసుకుని వెళ్లిపోయేవారు. అందుకే ఏ సర్వే కూడా అధికారికం కాలేకపోయింది.

కులం అంటే ఎన్నికల ప్రచార అస్త్రం కాకూడదు. ఎటువంటి పక్షపాతం లేకుండా ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బాధ్యతగా చెయ్యాల్సిన సర్వే ఇది. భారతదేశంలో కుల వ్యవస్థ హిందూ గ్రంథాలలో మూలాలను కలిగి ఉంది. చారిత్రకంగా జనాభాలో సోపానక్రమంలో క్రమబద్ధీకరించబడిరది. ఇది ప్రజల వృత్తులను నిర్వచించింది. వారు ఎక్కడ నివసించాలి, జన్మించిన కుటుంబ పరంగా ఎవరిని వివాహం చేసుకోవాలి, ఉమ్మడి ప్రదేశాల్లో ఏ బావిలో నీరు తాగాలి, వందల ఏళ్లుగా కోట్లాదిమంది కి ఈ కుల వ్యవస్థ జీవితాన్ని నిర్దేశిస్తుంది. విద్య నుండి ఉద్యోగావకాశాల వరకు. గ్రామాల నుండి పట్టణాల వరకు, అక్కడి నుంచి విదేశాల వరకు. అంటరానితనం దేశమంతా విస్తరించి ఉంది. 1947 స్వాతంత్రానంతరం అంటరాని తనాన్ని, కులవివక్షను రద్దుచేసి, అలా పాటించినవారిపై, క్రిమినల్ కేసులు నమోదు చేసే కఠినమైన చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చింది. 'జనాభా లెక్కల్లో కులగణనను లెక్కించకుండా నిలిపివేయాలనే నిర్ణయం కూడా, ఈ కులవివక్షను అంతం చేసే ' లక్ష్యం తోనే జరిగింది. ఉద్యోగాలలో 50 శాతం అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం కూడా ఇందులో భాగమే. కుల వివక్ష మొదలై శతాబ్దాలు గడుస్తున్నా.. ఎందరో సంస్కర్తలు ఈ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడినా, ఈ కుల జాడ్యాన్ని తగ్గించలేకపోయారు. ఇప్పుడు ఆధునిక జీవనంలో ఇంకా వెర్రి తలలు వేస్తోంది. గ్రామాలలో, బస్తీల్లో, పనిచేసే స్థలాల్లో.. ఒక చోట ఏమిటి ప్రతి చోటా ఈ కుల సంఘాలు వెలిసి.. వర్గాల మధ్య అడ్డుగోడలు పెంచుతున్నాయి. ప్రపంచంలోని 190 పైగా దేశాలలో ఈ కుల వ్యవస్థ లేదు. అయితే భారతీయులు వెళ్ళిన చోటల్లా అక్కడ కుల సమూహాలు ఏర్పడుతున్నాయి. అది క్రైస్తవులను, ముస్లింలను, బుద్ధులను, జైనులను ఎవరిని వదలలేదు. ఇలాంటి సమయాల్లో కులగణన కులాన్ని నిర్మూలించటానికా? ఆ కులాల్లో వారికి సదుపాయాలు పెంచి ఓటు బ్యాంక్ పెంచుకోవటానికా ? ఎవరు ఎలా ఉపయోగించుకున్నా, ఈ సర్వే కచ్చితమైన కులాల సంఖ్యను తేల్చగలిగితే విజయం సాధించినట్లే.

| | |
|---|---|
| పంచాంగం | బుధవారం 21-5-2025<br>శ్రీ విశ్వావసు నామ సంవత్సరము<br>ఉత్తరాణాయణం, వసంత రుతువు<br>వైశాఖ మాసం |
| తిథి | : బ. నవమి రా. 3.22 |
| నక్షత్రం | : శతభిషం సా. 6.58 |
| వర్జ్యం | : రా. 1.03 ల 2.34 |



## మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.

**మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్**
**vspnews4@gmail.com**
**వాట్సాప్ నంబర్ : 9100986585.**


# అతి పిన్న వయసులోనే భారత ప్రధానిగా బాధ్యతలు

## నేడు రాజీవ్ గాంధీ వర్ధంతి



అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హత్య తర్వాత ఆమె కుమారుడు రాజీవ్ గాంధీ 40 సంవత్సరాల పిన్న వయసులో 1984 అక్టోబర్‌లో దేశ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అప్పటివరకు ఆయన రాజకీయాలకు దూరంగా పైలెట్ ఉద్యోగం చేసుకుంటూ ఉండేవారు. అనుకోని అనివార్య పరిస్థితుల్లో ఆయన భారతదేశ 6వ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి 1989 డిసెంబర్ 2, వరకు పనిచేశారు. లోక్‌సభకు 1989లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమిపాలు కావడంతో ఆయన పదవి కోల్పోవలసి వచ్చింది. 1944 ఆగస్టు 20న జన్మించిన రాజీవ్ గాంధీ, 1991 మే 21న తమిళనాడులోని శ్రీపెరంబుదూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈలం ఆత్మాహుతి బాంబర్ చేతిలో హత్యకు గురయ్యారు. మే 21న ప్రతి ఏటా ఉగ్రవాద వ్యతిరేక దినంగా జరుపుకుంటారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా 1991 మే 21న తమిళనాడులోని శ్రీపెరంబుదూర్‌లో ర్యాలీలో రాజీవ్ గాంధీ పాల్గొన్నారు. , శ్రీపెరంబుదూర్ ఎన్నికల సభలో పాల్గొనేముందు ప్రజల అభివాదాలను స్వీకరిస్తూ ముందుకు వెళుతున్నారు. ఈ సమయంలో తన దుస్తులలో పేలుడు పదార్థాలను దాచుకున్న లిబరేషన్ ఆఫ్ తమిళ్ టైగర్స్ ఈలం (ఎల్‌టీటీఈ)కు చెందిన మహిళా సభ్యురాలు రాజీవ్ గాంధీ పాదాలను తాకి, బాంబును పేల్చివేసింది. వెంటనే ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పాటు భారీ ఎత్తు పొగ బెలూన్‌లా పైకి లేచింది. ఈ ఘటనలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీతో సహా పలువురు అక్కడికక్కడే మృతిచెందారు. పెద్ద సంఖ్యలో జనం గాయపడ్డారు.

సందర్భోచితం

రాజీవ్ గాంధీ హత్యానంతరం వీపీ సింగ్ ప్రభుత్వం మే 21న ఉగ్రవాద వ్యతిరేక దినంగా పాటించాలని నిర్ణయించింది. ఈ రోజున అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ సంస్థలలో ఉగ్రవాదాన్ని నిర్మూలనకు పాటుపడతామని ప్రమాణం చేస్తారు. ఈ రోజుకు గల ప్రాముఖ్యతను వివరిస్తూ డిజిటల్, సోషల్ మీడియా ప్లాట్‌ఫారాల ద్వారా ఉగ్రవాద వ్యతిరేక సందేశాలు పంపిస్తారు.

తన పదవీ కాలంలో రాజీవ్ పలు గొప్ప నిర్ణయాలు తీసుకున్నారు. అవి నేడు ఎంతో ఉపయోగకరమైనవిగా నిరూపితమయ్యాయి. రాజీవ్ గాంధీ 1986లో జాతీయ విద్యా విధానాన్ని దేశమంతటా విస్తరించే ప్రయత్నం చేశారు. ఇందులో భాగంగా జవహర్ నవోదయ విద్యాలయాలను స్థాపించారు. రాజీవ్ గాంధీ దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీని ఎంతగానో ప్రోత్సహించారు. దేశంలో కంప్యూటర్ల వినియోగానికి ఊతమిచ్చారు. సూపర్ కంప్యూటర్ల రూపకల్పనకు ప్రోత్సాహాన్ని అందించారు. దేశ ఆర్థిక వ్యవస్థను సరళీకృతం చేసేందుకు ప్రయత్నించారు. పారిశ్రామిక ఉత్పత్తిని పెంచేందుకు అనేక కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు అందించారు. రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించింది. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం ఘనత ఆయనకే చెందుతుంది. ఆయన విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించారు. శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశాడు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారు.

# విశ్వామిత్రుడి శిష్యరికంలో అజేయరాముడు

శ్రీరామునికి పేరుపెట్టి విద్యాబుద్ధులు నేర్పినది కుల గురువు వశిష్టుడు అయితే అస్త్రశస్త్ర విద్యలు నేర్పి ముల్లోకాలలోనూ అజేయుడిగా తీర్చి దిద్దిన వాడు విశ్వామిత్ర మహర్షి. వీరిరువుల శిష్యరికంలో రాముడు భవిష్యత్తులో మర్యాద రామన్న గా సత్యపరాక్రముడిగా చరిత్రలో నిలిచాడు. రాముడు విశ్వామిత్రుడి శిష్యుడు ఎలా అయ్యాడంటే....

విశ్వామిత్రుడు అయోధ్య రాజభవనానికి వచ్చాడని తెలియడంతో దశరథుడు పరుగు పరుగున ద్వారం వద్దకు వచ్చి ఆయనను గౌరవపూర్వకంగా తోడ్కని వెళ్లి అర్ఘపాద్యాలు సమర్పించి ఉచితాసనం మీద కూర్చుండపెట్టి కశలప్రశ్నలు అడిగాడు.విశ్వామిత్రుడు కోపిష్టి కనుక ఆయనను ప్రసన్నం చేసుకోవడానికి సమస్త పరిచర్యలు చేసాడు.మహర్షి మీ రాకతో మా గృహం పావనమై మా జన్మధన్యమైందన్నాడు. మీ అనుగ్రహం వల్ల మేము కుశలంగా ఉన్నామన్నారు.మా అదృష్టవశాన మీరు వచ్చారు. ఏ పని మీద వచ్చారో శలవిస్తే దానిని క్షణాల్లో నెరవేర్చి మీ అనుగ్రహం పొందుతానన్నాడు దశరథుడు.మహారాజా మా కోరిక నెరవేరుస్తానని నీవు ఇచ్చిన వాగ్దానం మేరకు నేను చెప్పేది సావధానంగా వినమన్నాడు విశ్వామిత్రుడు." నేనొక యాగం చేస్తున్నాను.దానిని ధ్వంసం చేయడానికి రాక్షసులు ఇద్దరు వచ్చి యాగకుండలంలో రక్తమాంసాలు వర్షింపచేసి భగ్నంచేస్తున్నారు. యాగం సమయంలో మనస్సు ప్రశాంతంగా ఉండాలి.అందుకు నేను వారిని శపించలేను.నీ కుమారుడైన శ్రీరాముని నాతోపంపితే నారక్షణలలో తన తేజస్సుతో రాక్షసులను సంహరించి యాగం నిర్విఘ్నంగా జరిగేలా చూస్తాడు.అందువల్ల కీర్తివస్తుంది.మారీచ సుబాహులను సంహరించడానికి రాముడు సమర్థుడు.పుత్రప్రేమతో నా మాట తిరస్కరించక రాముని నాతోపంపు.రాముని సత్యపరాక్రమం నాకు తెలుసు.ఆవిషయం బ్రహ్మర్షివశిష్టుడు, ఇతరమునీంద్రులు యెరుగుదురు".

దీనివల్ల నీ కీర్తి ,ధర్మం చిరస్థాయిగా నిలుస్తాయి. మంత్రులతో, గురువులతో సంప్రదించి రాముని నాతో పంపు. పదిరోజుల్లో యాగంపూర్తి కావాల్సి ఉందన్నాడు విశ్వామిత్రుడు. మహర్షి



మాటలతో దశరథుని వదనంలో కాంతి తగ్గింది.లేచి మహర్షి వద్దకు వచ్చి పదాహారేళ్లయినా రాని బాలుడు రాముడు.బాలుడు రాక్షసులతో యుద్ధమా. నేను అక్షౌహిణీసైన్యంతో వచ్చి రాక్షసులను సంహరిస్తానన్నాడు. మీ యాగం నిర్విఘ్నంగా జరిగేలా చూస్తానన్నాడు. రాముడు బాలుడు.ఇంకా విద్యలలో శిక్షణ పూర్తికాలేదు. యుద్ధాలుఎరుగనివాడు.రాముని విడిచి క్షణం బతకలేను. కాదంటే రామునితో పాటు నేను,నా సైన్యం వచ్చి మీ కార్యం నెరవేరుస్తాం.ఇంతకీ రాక్షసులు ఎవరు ,వారి యుద్ధపద్ధతి,శక్తి సామర్థ్యాలు చెప్పండని దశరథుడు అడిగాడు.

మహారాజా!పులస్య ప్రజాపతి కుమారుడు విశ్రవశుడు.ఆయన కుమారుడు రావణుడు.రావణుడి అనుచరులు ఈ మారీచ సుబాహులు అన్నాడు విశ్వామిత్రుడు.

దేవదానవులు ఓడించిన రావణుని ముందు నేను నిలబడలేనే,ఇంక నా కుమారుడిని ఎలా పంపగలను, పంపలేను.నన్ను అనుగ్రహించండి అని దశరథుడు ప్రాధేయపడ్డాడు. రాజా ఇక్ష్వాకు వంశంలో పుట్టిన వారు ఆడిన మాట తప్పరు.వాగ్దానభంగానికి నీ మనస్సు అంగీకరిస్తే నీ కొడుకుతో హాయిగా ఉండు అన్నాడు కౌశికుడు. కుల గురువు వశిష్టుడు జోక్యం చేసుకుని ఇక్ష్వాకు వంశ సంజాతడవు,ధర్మపరాయణుడు అయిన నీవు మాట తప్పుతావా, విశ్వామిత్రుడు ఉండగా నీ కుమారుడికి ఏ ప్రమాదం రాదు.ఆయన శక్తి ఎంతటిదో నీవు ఎరుగుదువా అన్నాడు.ఆయనకి అస్త్రశస్త్ర విద్య స్వాధీనంలో ఉంది.ఆయనంతటి తపస్వీలేరు. భృశాశ్వుని దివ్యాస్త్రాలన్నీ విశ్వామిత్రుడి కనుసన్నల్లో ఉన్నాయి.అవసరమైతే నూతన అస్త్రాలను సృష్టించగలడు. ఆయనే రాక్షసులను సంహరించగలడు. నీ కుమారుని అనుగ్రహించడానికే వచ్చాడు.ఇది మన అదృష్టం, సందేహించక రాముని పంపు,వాగ్దానం నెరవేర్చు అని హితబోధ చేసాడు. దాంతో దశరథుడు సంతోషంతో రామలక్ష్మణులను రప్పించి విశ్వామిత్రునికి అప్పగించాడు."నీ గురువు మాట మీరకు.ఆయన అభీష్టం మేరకు నడుచుకుని యాగం సఫలీకృతం చేసిరా" అని రామునితో చెప్పి పంపాడు.

రామలక్ష్మణులు విశ్వామిత్రుని వెంట నడుస్తున్నారు.వారు సరయూ నదీ తీరం చేరారు.అక్కడనదిలో రాముని చేతపాదాలుకడిగించి, ఆచమనం చేయించి బల,అతిబల విద్యలను ఉపదేశించాడు.ఈ విద్య వల్ల అలసట, ఆకలిదప్పులు బాధించవు అని, ఈ మంత్రోపాసన వల్ల ముల్లోకాలలోనూ నిన్ను జయించేవాడుండడు, ఈ విద్య ఉపాసించి వానికి తగిన వాడవు నీవు అన్నాడు మహర్షి. ముని ఆదేశంతో లక్ష్మణుడికి ఈ విద్య రాముడు ఉపదేశించాడు. ఆ రాత్రి నదీతీరంలోనే పచ్చగడ్డి మీద అన్నదమ్ములు నిద్రించారు. వారు నిద్రించేవరకూ విశ్వామిత్రుడు ఇక్ష్వాకు రాజుల విజయ గాథలు చెప్పాడు.ఆ కథలు వింటూ ఎప్పటికో నిద్రపోయారు. తెల్లవారగానే మహర్షి శ్రీరాముని " కౌసల్యా సుప్రజా రామా..పూర్వా సంధ్యా ప్రవర్తతే" అంటూ సుప్రభాతం తో మేలుకొలిపాడు. వారు నిద్రలేచి మునికి నమస్కరించి, స్నానసంధ్యావందనాలు పూర్తి చేసి ప్రయాణం కొనసాగించారు. గంగాయమునా సంగమంలో మరో రాత్రి విశ్రమించారు.మునుల ఆథిథ్యం స్వీకరించి గంగదాటిప్రయాణం కొన సాగించారు. దక్షిణంగా అరణ్యంలో ప్రవేశించారు. ఆవతరువాత తాటక వధతో రాముడు రాక్షస సంహారం ప్రారంభించాడు. అనంతరం విశ్వామిత్రుడు శ్రీరామునికి సమస్త అస్త్రశస్త్రాల ప్రయోగం, ఉపసంహరణ ఉపదేశించి ముల్లోకాలలో నూ తిరుగులేని విలుకాలుడిగా తీర్చిదిద్దాడు.అలా విశ్వామిత్రుడు రాముని అజేయుడిగా మార్చాడు.

**యం.వి.రామారావు, 8074129668**

# బ్లూ జావా అరటి పళ్ళు !



వనిల్లా కస్టర్డ్ ఐస్ క్రీం గుర్తుకొచ్చే రుచి...బ్లూ జావా అరటి పండు...ఓ కొత్తరకం అరటి పండు. అరటిలో వందల రకాలున్నాయి. వాటిని యాభై రకాలుగా విభజించారు. ఎలాగంటే, విత్తనాలు లేనివి లేదా విత్తన రహితమైనవి, విస్తృత శ్రేణి పరిమాణాలు, ఆకారాలు, రంగులతో కూడిన పండ్లుగా విభజించారు..... కొన్ని అరటిపండ్లు యాభై సెంటీమీటర్ల పొడవుంటే మరికొన్ని అంతకన్నా తక్కువ పొడవుంటాయి. అడవి అరటి రకాలలోకి మూసా అక్యుమినాటా, మూసా బాల్బిసియానా వంటివి వస్తాయి. అలాగే వాణిజ్య అరటి రకాలుగా ట్రిప్లాయిడ్ వంటివాటిని పేర్కొంటారు. అయితే చాలా అరటిపండ్లు మూసా అక్యుమినాటా, మూసా బాల్బిసియానా, ఎఎబి, లేదా ఎబిబి రకాలు. ఉష్ణమండల నుండి ఎగుమతులయ్యేవాటిలో కావెండిష్ రకం అధికం. వీటిలోనే పొడుగు, పొట్టి రకాల అరటిపండ్లున్నాయి.

**గ్రాస్ మిచెల్ అనే రకం అరటిపళ్ళు**

ఆకర్షణీయమైన రంగులో పొడవుగా ఉంటాయి. ఈ రకం అరటిపండు రుచిగా కూడా ఉంటుంది. పండ్లలోనే కొన్ని అత్యంత ప్రజాదరణ పొందిన రకాలున్నాయి. అవి, Bluggoe, Pisang Awak, Harton, Currare.

ఇలా రకరకాల అరటి పండ్ల గురించి చెప్పుకుంటే పోతే ఇక్కడ చోటు చాలదు. కనుక ప్రత్యేకించి ఓ రకం అరటి పండు గురించి చూద్దాం...

గత కొంతకాలంగా ఓ కొత్తరకం అరటిపండు మనముందుకొచ్చింది. దాని పేరు బ్లూ జావా. అంటే పేరుకు తగ్గట్టే నీలం రంగు తొక్కతో ఉండే పండు. తొక్క నీలం రంగులో ఉంటే లోపల క్రీం కలర్లో ఉండి తింటున్నంతసేపూ వనిల్లా కస్టర్డ్ ఐస్ క్రీం గుర్తుకొస్తుందట. చూడటంతోనే ఆకట్టుకునే ఈ పండుకున్న ప్రత్యేకం దాని రుచి అంటున్నారు శాస్త్రవేత్తలు. దీని రుచి మధురాతి మధురమని తిన్నవారి మాట.

అయితే ఈ రకం అరటిపండ్లు దొరకడం అరుదే. అవి అన్ని చోట్లల్లో లభించవు. అవి మొట్టమొదటగా ఆగ్నేయాసియాలో ఉద్భవించిన హైబ్రిడ్ అరటి చెట్టు. హవాయి, ఇతర పసిఫిక్ దీవులలో కూడా ఈ రకం పళ్ళు సహజంగానే పెరుగుతుండటం గమనార్హం. ఈ రకం అరటిపండ్లకు "ఐస్ క్రీమ్ అరటి" అనే పేరు కూడా ఉంది. ఎందుకంటే ఈ పండు ప్రత్యేకమైన రుచి, స్థిరత్వాన్ని కలిగి ఉంటుంది. ఫిజీలో వీటిని 'హవాయి బనానా' అని పిలుస్తారు. ఫిలిప్పీన్స్‌లో వీటిని 'క్రీ' అని, మధ్య అమెరికాలో వీటిని 'సెనిజో' అని అంటారు.

ఈ నీలి రంగు జావా అరటిపండ్లు సీడెడ్ అరటిపండ్లు మూసా అక్యుమినాటా, మూసా బాల్బిసియానా ట్రిప్లాయిడ్ హైబ్రిడ్ రకం. బ్లూ జావా అరటి చెట్లు 15 నుండి 20 అడుగుల ఎత్తు వరకు పెరుగుతాయి. ఈ చెట్టు ఆకులు వెండి - ఆకుపచ్చ రంగులో ఉంటాయి. అలాగే, అవి సరైన పెరుగుదలకు 40 డిగ్రీల ఫారెన్‌హీట్ ఉష్ణోగ్రత అవసరం.

అయితే ఒక్కటి, ఈ అరటి కాయలు పండగానే మామూలు పసుపు రంగు తొక్కనే కలిగి ఉంటాయి. ఈ రకం అరటి పండలో పోషకపదార్థాలు మెండుగానే ఉన్నాయట. విటమిన్లు సి, బి6 ఉన్న ఈ అరటిపండులో ఐరన్, పాస్ఫరస్, థియామిన్, సెలినియం వంటివి కలిసుండటం విశేషం.

ఒక గెలలో వంద పళ్ళదాకా ఉంటాయి. పండు 18 నుండి 23 సెంటీమీటర్లు (7 నుండి 9 అంగుళాలు) పొడవు ఉంటుంది. ఈ రకం మొక్కను నాటిన తర్వాత 15 నుండి 24 నెలల తర్వాత వికసిస్తాయి. 115 నుండి 150 రోజుల తర్వాత కోతకు వస్తాయి. అరటిపండ్లు మనిషి పిడికిలిని పోలి ఉండటం వలన "నకిల్స్" అని పిలుస్తారు. బ్లూ జావా అరటి పండ్లను అలాగే తినొచ్చు. లేదా ఉడికించికూడా తినవచ్చుట.

**- యామిజాల జగదీశ్**

## చరిత్రలో ఈ రోజు (మే 21)

**సంఘటనలు:**

0143: అమెరికా చరిత్రకారులకు తెలిసిన అతిపురాతనమైన సంవత్సరం. ఈ రోజున 'మాయా నాగరికత' కన్నా ముందు పాలించిన రాజు 'కింగ్ హర్వెస్ట్-బెర్గ్వోర్స్ట్' సింహాసనం ఎక్కిన సంవత్సరం.

1502: సెయింట్ హెలెనా దీవిని పోర్చుగీస్కి చెందిన నౌకాదళాధికారి అడ్మిరల్ జో డ నోవా కనుగొన్నాడు.

1819: మొట్టమొదటి 'సైకిల్' (రెండుచక్రాల వాహనం) (స్విఫ్ట్ వాకర్) ని అమెరికా లోని న్యూయార్క్ నగరంలో ప్రవేశపెట్టారు.

1829: సికింద్రాబాదుకు ఆ పేరు రావటానికి కారణమైన సికిందర్ ర%ఝ% అసఫ్ జాహి మరణించాడు.

1851: దక్షిణ అమెరికా లోని కొలంబియాలో బానిసత్వాన్ని రద్దుచేసారు.

1871: యూరప్లో మొట్టమొదటి రైలు (స్విట్జర్లాండ్ అందాలను చూడటానికి రిగి కొండ 'రిగి రైల్వేస్ (రిగి-బాహ్నెన్) ఏర్పాటు చేసారు. ('రేక్' టెక్నాలజీని వాడారు).

1881: క్లారా బార్టన్ 'అమెరికన్ రెడ్ క్రాస్' ని స్థాపించాడు.

1894: ఇంగ్లాండ్లో 'మాంచెస్టర్ షిప్ కెనాల్' ని విక్టోరియా మహారాణి అధికారికంగా ప్రారంభించి, ఆ కాలువను డిజైన్ చేసిన 'సర్ ఎడ్వర్డ్ లీడర్ విలియమ్స్' కి 'నైట్‌హుడ్' బిరుదు ఇచ్చింది.

1908: మొట్టమొదటి హర్రర్ సినిమా (డాక్టర్ జెకిల్ అండ్ మిస్టర్ హైడ్) చికాగో (అమెరికా)లో విడుదల అయ్యింది.

1929: మొట్ట మొదటి సారి, న్యూయార్క్ లోని 'స్టాక్ ఎక్స్‌చేంజి' లో 'ఆటోమాటిక్ ఎలెక్ట్రిక్ స్టాక్ కొటేషన్ బోర్డ్' ఏర్పాటు చేసారు.

1934: తన మునిసిపల్ పరిధిలో ఉన్న ప్రజలందరి వేలిముద్రలు సేకరించిన మొట్టమొదటి అమెరికన్ మునిసిపాలిటి 'ఒస్కాలూసా' (అమెరికాలోని అయోవా రాష్ట్రంలో ఉంది).

1937: ఆర్కిటిక్ మహాసముద్రం మంచు ఖండాల మీద సోవియట్ రష్యా తన మొట్టమొదటి వైజ్ఞానిక పరిశోధక కేంద్రం మొదలు పెట్టింది.

1958: బ్రిస్టల్ ప్రాంతంలో 'సబ్‌స్క్రైబర్ డయలింగ్ సిస్టం (ఎస్.టి.డి)' ని 1958 డిసెంబరు నుంచి ప్రవేశపెడుతున్నట్లు యునైటెడ్ కింగ్‌డం పోస్ట్ మాస్టర్ జనరల్ ఎర్నెస్ట్ మార్‌ప్లెస్ ప్రకటించాడు.

1990: రిపబ్లిక్ ఆఫ్ యెమెన్గా కలిసి పోవటానికి రెండు దేశాలు 'డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ యెమెన్', 'నార్త్ యెమెన్' లు అంగీకరించాయి.

1994: భారత దేశానికి చెందిన సుస్మితా సేన్,18 సంవత్సరాల వయసులో, 43వ మిస్ యూనివర్స్‌గా ఎన్నికైంది.

1996: టాంజానియాకి దగ్గరలో ఉన్న విక్టోరియా సరస్సు లో ఎమ్.వి. బుకొబ మునిగి పోయింది. 1000 మంది మరణించారు.

2003: ఉత్తర అల్జీరియాలో భూకంపం వచ్చి 2000 మందికి పైగా ప్రజలు మరణించారు.

**జననాలు:**

1688: అలెగ్జాండర్ పోప్ పద్దెనిమిదవ-శతాబ్దానికి చెందిన ఆంగ్ల కవి, తన వ్యంగ్య పద్యాలకు, తన హోమెర్ అనువాదాలకు మంచి గుర్తింపు పొందాడు.

1893: ఏకా ఆంజనేయులు, సాహితీ పోషకుడు, భువనవిజయం సాహితీరూపక రూపశిల్పి.

1941: భమిడి కమలాదేవి, సంగీత విద్వాంసురాలు.

1960: మోహన్ లాల్, మలయాళ చిత్రరంగంలో అగ్రఘన్యుడు, భారతీయ సినీ నటుడు.

1961: రాళ్ళబండి కవితాప్రసాద్, తెలుగు అవధాని, కవి

2nd pages111.qxd 5/20/2025 7:31 PM Page 5



# ముగిసిన ఆర్ పి ఎల్-2 క్రికెట్ లీగ్ పోటీలు



**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** మండల కేంద్రంలో గ్రాండ్ బాయ్స్ ఆధ్వర్యంలో గత నెల 26న రావికమతం జడ్పీ హైస్కూల్ లో ఐపీఎల్ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ ఆటల పోటీలకు నాలుగు మండలాలకు చెందిన ఆటగాళ్లు వీరు 9 టీములుగా ఏర్పడి ఎనిమిది ఆపోజిట్ టీమ్లతోనూ పోటీపడ్డారు. ఈ ఆటల పోటీలను మే 18న ప్రీమియర్ లీగ్ -2 (ఆర్ పి ఎల్-2 )ముగింపు చేయడంతో ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఫైర్ స్క్వాడ్ మొదటి బహుమతి 15000 వేల రూపాయలు రావికమతం సర్పంచ్ గెంజి మోది నాయుడు, ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు, గొంప ఎంపీటీసీ సూర్యనారాయణ, ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. అలాగే గోల్డెన్ స్ట్రైకర్స్ రెండవ బహుమతి డాక్టర్ బుజ్జి, గెంజి శ్రీను ల్యాబ్ టెక్నీషియన్, పదివేల రూపాయలు నగదు బహుమతిని అందజేశారు. హంగ్రీ చేతస్ 3వ బహుమతి 6000 గెంజి నాగేశ్వరరావు (టీచరు) అనపర్తి రవి డిసిసిఎల్ మెంబరు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఫైనల్ మ్యాచ్లో ప్రథమ స్థానం సాధించిన విజేతకు గెంజి శ్రీనివాసరావు జనసేన నాయకులు 2000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే మిగిలిన 9 టీములకు జెర్సీస్ డ్రెస్ కోడ్ టీ షర్టులను అందజేయడం అందజేశారు. గత నెల రోజులుగా నిర్వహించిన ఆటల పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లను చేశారు. అనంతరం ఈ ఆటల పోటీలకు ఆర్థిక సహాయాన్ని అందించిన పలువురిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పులగాయల గోవిందు, సత్యనారాయణ,గ్రాండ్ బాయ్స్ పలువురు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకుంటే లైసెన్స్ సస్పెన్షన్



**ఏలూరు (ఆర్ఆర్పేట):** ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం ఆదేశాల మేరకు జిల్లా రవాణా శాఖ అధికారులు ఏలూరు నగరంతో పాటు జంగారెడ్డిగూడెం, నూజివీడు ప్రాంతాల్లో సోమవారం ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 61 ద్విచక్ర వాహన చోదకులపై కేసులు నమోదు చేసి రూ.1,56,000 అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా కరీమ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని తెలిపారు. మోటార్ సైకిల్ లేదా స్కూటర్లను నడిపే వాహన చోదకులు హెల్మెట్ ధరించని పక్షంలో జరిమానా విధించడంతో పాటు 3 నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. రహదారి ప్రమాదాల్లో ద్విచక్ర వాహన చోదకులే అధిక శాతం మర ణిస్తున్నారని, హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణనష్టం జరుగకుండా నివారించవచ్చున్నారు. రహదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించిన నాడే మరణాలను తగ్గించగలుగుతామన్నారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో ఎంవీఐ శేఖర్, ఏఎంవీఐలు స్వామి, నరేంద్ర, సురేష్ బాబు, జమీర్, కళ్యాణి, కృష్ణవేణి, అన్నపూర్ణ, జగదీష్ పాల్గొన్నారు.

# రాములుకు దళిత నాయకుల నివాళి



**విశాఖ సమాచారమ్ / (తాళ్లపూడి మండలం ప్రతినిధి కొల్లి చిన్నబాబు :-**

తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో తూర్పుగోదావరి జిల్లా చర్మకారుల సంఘ అధ్యక్షుడు సిర్ర రాజేంద్రప్రసాద్ పర్యటించారు ఇటీవల గజ్జరం గ్రామంలో మరణించిన సర్పంచ్ మల్లిపూడి చిన్న రాములు కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో దళిత నాయకుడు మల్లిపూడి బాబ్జి, వెంకటేష్ విజయ్ కుమార్, గోపి, చినబాబు, బాలకృష్ణ, అచ్చిబాబు, చిరంజీవి, ఏడు కొండలు తదితరులు పాల్గొన్నారు.

# 22న హనుమాన్ జయంతి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** ఈనెల 22 గురువారం శ్రీ శ్రీ హనుమాన్ జయంతి పురస్కరించుకొని పరవాడ సబ్ స్టేషన్ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద తెల్లవారుజాము 5 గంటల నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించబడును. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన . కావున భక్తులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి దర్శనం , తీర్థప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు కోరుచున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

● మినీ మహానాడులో టిడిపి అరకు పార్లమెంట్ ఇన్ఛార్జ్ హర్షవర్ధన్ ప్రసాద్ ● పాడేరు నియోజకవర్గ ఇన్ఛార్జ్ గిడ్డి ఈశ్వరి ● జీవో నెంబర్ 3కు ప్రత్యామ్నాయం చూపాలని తీర్మానం




**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** గిరిజన ప్రాంత అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఇదివరకు ఎన్నడూ చూడని అభివృద్ధి కార్యక్రమాలు ఈ ఏడాది కాలంలో చూడగలుగుతున్నామని రానున్న స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చాటేలా ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని ఆ పార్టీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్ఛార్జ్ హర్షవర్ధన్ ప్రసాద్, పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో మహానాడు జరగనున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని మినీ మహానాడును పాడేరులోని కాఫీ హౌస్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆ పార్టీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి హర్షవర్ధన్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన అనంతరం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హర్షవర్ధన ప్రసాద్, గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సత్తా చాటేలా వ్యూహాలు రచిస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల్లో ఉన్న అన్ని స్థానాలలో 90 శాతం కైవసం చేసుకునేలా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సంస్థాగత కమిటీల నియామకాన్ని 90 శాతం పూర్తి చేసామని ఈ రెండు రోజుల్లో మిగిలిన 10 శాతం కూడా పూర్తి చేసుకుంటామని గిడ్డి ఈశ్వరి తెలిపారు. భవిష్యత్తులో రాబోయే ప్రతి ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా శ్రేణులంతా పనిచేసేందుకు సంసిద్ధంగా ఉన్నారని వేదికపై వెల్లడించారు. పాడేరు నియోజకవర్గంలో ఉన్న 119 పంచాయతీల్లో 80 పంచాయతీలకు పైబడి పసుపు జెండా ఎగర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. 80 ఎంపిటిసి స్థానాల్లోనూ ఐదు జడ్పిటిసి స్థానాల్లోనూ తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటామని పేర్కొన్నారు. అన్ని మండల ప్రజా పరిషత్ అధ్యక్ష ఎన్నికలలోను తెలుగుదేశం సత్తా చాటుతుందని ఆమె తెలిపారు.

**జీవో నెంబర్ 3కు ప్రత్యామ్నాయం చూపాలి**

ఈ మినీ మహానాడులో జీవో నెంబర్ 3కు ప్రత్యామ్నాయం చూపేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అంశంపై తీర్మానం చేశారు. దీనిని ఎం వివిఎస్ ప్రసాద్ గారు ప్రవేశపెట్టగా పాడేరు వైస్ ఎంపీపీ శివ కుమార్ తో కూడిన బృందం ఆమోదించింది. ఈ సందర్భంగా లిగిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ గిరిజనుల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఆరోజు అరకులో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు జీవో నెంబర్ 3 పునరుద్ధరణ లేదా ప్రత్యామ్నాయం చూపిస్తున్న మాటకు కట్టుబడి ఉన్నారని తెలిపారు. దీంతోపాటు నిరుద్యోగ యువతకు ట్రైకార్ రుణాలు ఇవ్వాలని రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేయాలని అంశాలపై కూడా తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యదర్శి బొర్రా నాగరాజు, ఎం వి వివఎస్ ప్రసాద్, అరకు పార్లమెంటు కార్యవర్గ సభ్యులు చల్లని లక్ష్మణరావు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బొర్రా విజయ రాణి, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు డప్పోడి వెంకటరమణ (బుజ్జి), పాడేరు ఎంపీపీ సోనాయి రత్నకుమారి, వైస్ ఎంపీపీ శివకుమార్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఆర్ రాము, మాజీ ఎంపీపీ రమణమూర్తి , నియోజకవర్గ సాంస్కృత విభాగం అధ్యక్షులు నాగబ్బాయి, డిప్పల కుమారి, అరకు పార్లమెంట్ అధిక మహిళా అధికార ప్రతినిధి అల్లంకి సుబ్బలక్ష్మి, ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు పూర్ణచంద్రావు, మొక్కల రమేష్ , వంతల కొండలరావు, గూడెం ఎంపీటీసీ నాగమణి , ఉషారాణి, లగిసపల్లి సర్పంచ్ పార్వతమ్మ, ఐదు మండలాలకు సంబంధించిన క్లస్టర్ ఇంచార్జిలు , యూనిట్ ఇన్చార్జీలు, బూత్ కన్వీనర్లు , ఎన్టీఆర్ అభిమానులు, సర్పంచులు మాజీ సర్పంచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లు రద్దు చేయాలి : సిఐటియు




**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9 కి వాయిదా పడిన నేపథ్యంలో దేశవ్యాప్త కార్మిక, కర్షక సంఘాలు చేపడుతున్న నిరసనలలో భాగంగా మంగళవారం పరవాడ మండలం లంకెలపాలెం జంక్షన్లో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక చట్టాలన్నింటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుకొస్తున్నారు, లేబర్ కోడ్స్ అమలు చేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే కనీస వేతనాలు అమలు కాక, ఉద్యోగ భద్రత లేక కార్మికులు, ఉద్యో గులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వీరి సమస్యలపై నిరసన తెలుపుకు నే అవకాశం కూడా భవిష్యత్తులో కోల్పోతారని, ఇది ఒకరకంగా దేశంలో నిరంకుశ విధానా లను అవలంబించడ మేనని ఆందోళన వ్యక్తం చేశారు ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూలై 9న సమ్మె చేపట్టను న్నట్టు తెలిపారు, ఆ సమ్మె జయప్రదానికి కార్మిక వర్గం సన్నద్ధం కావాలని గని శెట్టి పిలుపునిచ్చారు. దేశవ్యాప్త కార్మిక సంఘాల నిరసన ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన చేపట్టడం జరిగిందన్నారు. 2008 లో భవనిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును కేంద్ర ,రాష్ట్ర, ప్రభుత్వాలు ఏర్పాటు చేసి ఇప్పటికీ లక్ష 17 వేల కోట్ల రూపాయలను సెస్ రూపంలో యజమానుల నుండి, నిర్మాణ సంస్థల నుండి వసూలు చేశాయని ఆ డబ్బులను భవన నిర్మాణ కార్మిక సంక్షేమానికి ఖర్చు పెట్టకుండా సుమారు 70 వేల కోట్ల రూపాయలు ఇతర ప్రభుత్వ అవసరాలకు బదలాయించారని విమర్శించారు. మన రాష్ట్రంలో కూడా సుమారు 570 కోట్ల రూపాయలను ఇతర అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం మళ్ళించిందని విమర్శించారు దీనివలన భవనిర్మాణ కార్మికుల సంక్షేమానికి చేయాల్సిన కృషి రాష్ట్ర ప్రభుత్వం చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు అనేక ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని అంగవైకల్యం పొందుతున్నారని వీరిని ఆదుకునేందుకు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు.. పనులు దొరకనీ సమయంలో ఇతర ప్రభుత్వ పనులను కల్పించాలని డిమాండ్ చేశారు. నూతన రోడ్డు రవాణా చట్టం రద్దు చేయాలని, ముఠా కార్మికులకి సమగ్ర చట్టం చేయాలని . ఫార్మా పరిశ్రమంలో కార్మిక చట్టాలు అమలు చేయాలని ప్రమాదాల అరికట్టాలని ఫార్మా పరిశ్రమల్లో కార్మికులకు భద్రతా పరికరాలు ఇవ్వాలని గని శెట్టి డిమాండ్ చేశారు. పరిశ్రమలన్నిటిలోనూ భద్రత ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బొద్ధపు. శ్రీనివాసరావు, కర్ణం వెంకట్రావు, వెంకటస్వామి, నాగేశ్వరరావు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** ప్రభుత్వ శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి మండల స్థాయి అధికారులతో గ్రామ, వార్డు సచివాలయాల సర్వే, సంపదతయారీ కేంద్రాలు, డుమా, హౌసింగు, సూర్యఘర్, పంచాయతీ రాజ్ పనులు తదితర అంశాలపై వీడియా కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టరు సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో ఆయా శాఖలకు నిర్దేశించిన లక్యాలు, పూర్తిచేసిన లక్ష్యాలు వివరాలు శాఖల వారీగా, మండలాల వారీగా జిల్లా కలెక్టరు సమీక్ష చేసారు. వేసవిలో మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను కలెక్టరు ఆదేశించారు. క్లోరినేషను చేసిన నీటిని మాత్రమే సరఫరా చేయాలని, క్లోరినేషను సక్రమంగా చేయాలని తెలిపారు. బోర్లు మరమ్మత్తులను వెంటనే చేయుటకు అవసరమైన విడిబాగాలు సిద్దంగా ఉంచుకోవాలని తెలిపారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు లక్ష్యం మేరకు పూర్తిచేయాలని తెలిపారు. గ్రామవార్డు సచివాలయాల ద్వారా నిర్వహిస్తున్న వర్క్ ఫ్రం హెూమ్, మన మిత్ర సేవలు, చిన్నపిల్లలకు ఆధార్ నమోదు, ఇ కెవైసీ వంటి సర్వేలను వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. జిల్లా పంచాయతీ శాఖకు సంబంధించి గ్రామాలలో ఆసెస్మెంటు ఆధార్ అనుసంధానం, పన్నులు వసూలు రెండురోజులలో పూర్తిచేయాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్యం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. పంచాయతీలలో సంపద తయారీ కేంద్రాలను అన్నింటిని వినియోగంలోనికి తీసుకురావాలన్నారు. ఉత్పత్తి చేసిన ఎరువులను విక్రయించిన వివరాలను సంబంధిత రిజిస్టరులలో నమోదుచేయాలని, సంపద తయారీ కేంద్రం పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచాలని, మొక్కలు నాటాలని, చుట్టూ ప్రహరీ లేదా ఫెన్సింగు ఏర్పాటుచేయాలని తెలిపారు. ఉపాధిహామీ పథకానికి సంబంధించి జిల్లా కు నిర్దేశించిన లక్ష్యం మేరకు పనిదినాలు పూర్తిచేయుటకు రోజువారీ లక్ష్యాలు నిర్దేశించుకొని పనులు కేటాయించాలని తెలిపారు. కనీస వేతనం పొందేవిధంగా పనులు చేపట్టాలన్నారు. ఫారం ఫాండ్స్, పశువుల నీటితొట్టెలు వెంటనే పూర్తిచేయాలని, నీటి తొట్టెలను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఉద్యానశాఖద్వారా మొక్కలు నాటుటకు భూమిని గుర్తించాలని తెలిపారు. ఇండ్లనిర్మా ణానికి కేటాయించిన పనిదినాలు లబ్దిదారు లకు అందించాలని తెలిపారు. జిల్లాలో మంజురైన 13687 ఇంటి నిర్మాణాలకు గాను ఇప్పటి వరకు 7482 పూర్తిచేయడం జరిగిందని మిలిగిన నిర్మాణాలను స్టేజివారీ పురోగతితో పూర్తిచేయాలని తెలిపారు. అదనపు సహాయం అందిస్తున్న 3115 ఇండ్లకుగాను 665 మాత్రమే నిర్మాణాలు పూర్తిచేసారని, మిగిలిన లబ్దదారులు కూడా వెంటనే నిర్మాణాలు పూర్తిచేసుకొనేలా ప్రోత్సహించాలని తెలిపారు. పంచాయతీ రాజ్ కు సంబంధించి ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనులకు ఆమోదం కొరకు ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టరు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సి.ఇ.ఒ. కె.రాజుకుమార్, జిల్లా పంచాయతీ అదికారి ఆర్. శిరీషారాణి, జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటరు జిల్లా కో ఆర్డినేటరు ఇ. నాగలక్ష్మి, పంచాయతీరాజ్ ఇఇ కె.వి.నాయుడు, గ్రామీణ నీటి సరఫరా జిల్లా ఇంజనీరింగు అధికారి ఎస్.ఎ.ఎస్. రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

## డీఎస్సీ - విద్యా మనోవిజ్ఞానశాస్త్రం

### మార్పును తెచ్చే తెలివైన ఆలోచన!

ఊహకు రూపాన్ని ఇవ్వడమే సృజనాత్మకత. ఆక్స్ఫర్డ్ డిక్షనరీ ప్రకారం సృజనాత్మకత అంటే 'నూతన విషయాలను, పరిష్కార మార్గాలను కనుక్కోడానికి ఉపయోగపడే నైపుణ్యం'. డిక్షనరీ ఆఫ్ సైకాలజీ ప్రకారం సృజనాత్మకత అంటే 'సమస్యకు వినూత్న పరిష్కారం, కొత్త విషయాలను కనిపెట్టడం, నూతన ఆవిష్కరణలను రూపొందించడం, నూతన పోకడలను సృష్టించడం'.

సృజనాత్మకతపై విశేష కృషి చేసినవారు: జె.పి.గిల్ఫర్డ్

సృజనాత్మకతపై పరీక్షలు చేసినవారు: టోలన్స్

**నిర్వచనాలు:**

ఒక కొత్త ఊహను గాని, వస్తువునుగాని ఉత్పత్తి చేసే ప్రక్రియే సృజనాత్మకత - గిల్ఫర్డ్

ఆలోచనల్లో కొత్త సంబంధాన్ని చూసి వెంటనే వ్యక్తీకరించడమే సృజనాత్మకత - చాప్లిన్

సంపూర్ణంగా లేదా పాక్షికంగా కొత్త గుర్తింపును ఉత్పత్తి చేయడమే సృజనాత్మకత - స్టాగ్నర్, కార్వొస్కి

వ్యవసలోని లోటుపాటు పట్ల ప్రతిస్పందించి వాటి పరిష్కారానికి పరికల్పనలను రూపొందించి పరీక్షించడం లేదా మార్పులు చేసి పరీక్షించడం, చివరకు ఫలితాలను తెలియజేయడమే సృజనాత్మకత - టారెన్స్.

**సృజనాత్మకత లక్షణాలు:**

1) సృజనాత్మకత సార్వత్రికమైంది.

2) చేతన ఆలోచనలు ఇమిడి ఉంటాయి.

3) మార్పునకు దోహదపడే నూతన ఆలోచనా సరళి.

ప్రతిభావంతులకు సృజనాత్మకత ఉండాల్సిన అవసరం లేదు కానీ సృజనాత్మకత ఉన్నవారు ప్రతిభావంతులు కావచ్చు.

ఇది నూతనత్వం, అద్వితీయ అనుభవం.

**బోడెన్ ప్రకారం నూతన ఆలోచనలను ఉత్పత్తి చేసే సృజనాత్మకత 3 రకాలు.**

1) సంయోగత సృజనాత్మకత: తెలిసిన ఆలోచనలను ఒకచోట చేర్చడం. 2) అన్వేషకాత్మక సృజనాత్మకత: కొత్త ఆలోచనలను ఉత్పత్తి చేసే సామర్థ్యం. 3) రూపాంతర సృజనాత్మకత: ప్రస్తుత విషయాలను ఉపయోగించి నూతన విషయాలను సృష్టించడం.

**సృజనాత్మక మూలకాలు**

పోర్టర్ ప్రకారం సృజనాత్మకతకు 5 మూలకాలు ఉంటాయి. అవి 1) ధారాళత 2) నమ్యత 3) వాస్తవికత 4) అవగాహన 5) ప్రేరణ

**గిల్ఫర్డ్ ప్రకారం 5 మూలకాలు**

1) ధారాళత 2) నమ్యత 3) సహజత్వం 4) పునర్ నిర్వచనం 5) సమస్యల పట్ల సున్నితత్వం

1) ధారాళత: సమయానుకూలంగా ఆలోచనలు రావడం, తద్వారా ఏదో ఒక నూతన ఆలోచన కలగడం.

2) నమ్యత/సారళ్యత: తెలిసిన ఆలోచనలు మార్చుకోవడం లేదా రూపాంతరం చెందించడం.

3) వాస్తవికత/సహజత్వం: అసాధారణ ఆలోచనలను ఉత్పత్తి చేయడం ద్వారా ఒక కొత్త విషయాన్ని కనుక్కోవడం.

4) అవగాహన: మనచుట్టూ ఉన్న విషయాల మధ్య సంబంధాలను గుర్తించి వాటికి అతీతంగా ఆలోచించడం.

పునర్ నిర్వచనం (జేపీ): పునఃసంబంధాలను వ్యక్తపరచడం.

5) ప్రేరణ: నూతన ఆలోచనలను ప్రేరేపించే అంతర్గత సామర్థ్యం.

ఐదు సమస్యల పట్ల సున్నితత్వం: సమస్యకు వెంటనే స్పందించడం, నిజాన్ని గమనించే సామర్థ్యం.

**నోట్:** టోరెన్స్ 84 సృజనాత్మక లక్షణాలను చెప్పారు.

**సృజనాత్మక ప్రక్రియలోని దశలు:**

గ్రహంవాలస్, రిచర్డ్స్మిత్ మొదటిసారిగా సృజనాత్మక నమూనాలను వివరించారు.

గ్రహం వాలస్ తన 'ఆర్ట్ ఆఫ్ థాట్' పుస్తకంలో సృజనాత్మక ప్రక్రియ 5 దశల్లో జరుగుతుందని వివరించారు.

1) సన్నాహక దశ: మన మనసును సమస్యపై కేంద్రీకరించి అన్నివైపుల నుంచి సమస్యను పరిష్కరించే పనిలో నిమగ్నమవడం.

2) గుప్తదశ/భావోత్పత్తి: సమస్యకు సంబంధించి ఎలాంటి ఆలోచన చేయనట్లుగా బయటకు కనిపిస్తూ అచేతనంలో ఆలోచన చేస్తూ ఉండటం.

3) సంకేతం/సమాచారం: వ్యక్తిలో సమస్య పరిష్కారానికి సంబంధించి భావన తలెత్తుతుంది.

4) ప్రకాశం/అంతర్దృష్టి: సమస్య పరిష్కరణ అచేతనం నుంచి చేతనలోకి రావడం. ఇది మెరుపులా వస్తుంది.

5) నిరూపణ: ఈ దశలో వ్యక్తి స్పందించి, ఫలితాన్ని నిజ సన్నివేశాలకు అనుప్రయుక్తం చేసి ఫలితాలను నిరూపిస్తాడు.

సృజనాత్మకత సాయులు: ఇందులో 5 సాయిలు ఉంటాయి.

1) వ్యక్తీకరణ సాయి: సృజనాత్మక ఆలోచనలను వ్యక్తీకరించే సామర్థ్యం.

2) ఉత్పత్తి సాయి: సృజనాత్మక ఆలోచనలను ఆచరణలో పెట్టే సామర్థ్యం.

3) పరిశోధనా సాయి: ప్రస్తుతం ఉన్న విషయాల్లోని లోపాలను కనుగొని తగిన మార్పులు చేయగల సామర్థ్యం.

4) నూతన సృజన సాయి: కొత్త విషయాలను కనుగొనే సామర్థ్యం.

5) ఆవిష్కరణ సాయి: ఎవరూ కనిపెట్టని విషయాలను, వస్తువులను కనిపెట్టగలిగే సామర్థ్యం.

**విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు:**

విషయం పట్ల ప్రతిస్పందించడానికి పూర్తి స్వేచ్ఛనివ్వాలి.

సహపాఠ్య కార్యక్రమాలను సృజనాత్మకత పెంపొందించేలా రూపొందించాలి.

బ్రెయిన్ స్టార్మింగ్ పద్ధతులకు అవకాశం ఇవ్వాలి.

వినూత్న రీతిలో ఆలోచించే విధంగా ప్రోత్సహించాలి.

బోధనా యంత్రాలను ఉపయోగించడం ద్వారా సృజనాత్మకతను పెంపొందిస్తుంది.

బ్రూనర్ కాన్సెప్ట్ అటెయిన్మెంట్ మోడల్ భావనలను పెంపొందిస్తుంది.

సచ్మన్ ఎంక్వయిరీ ట్రైనింగ్ మోడల్ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి సృజనాత్మకతను అభివృద్ధి చేస్తుంది.

**సృజనాత్మక పరీక్షలు:**

**ఎ) మిన్నెసోటా పరీక్షలు:**

1) చిత్రనిర్మాణం 2) సృజనాత్మక నమూనాను రూపొందించడం 3) వృత్తుల ఆధారంగా బొమ్మలు గీయడం 4) చతురస్రాలను నూతన ఆకారాలుగా గీయడం

బి) గెట్జెల్స్, జాక్సన్లు 5 రకాల పరీక్షలను ఉపయోగించి సృజనాత్మకతను పెంపొందించవచ్చని చెప్పారు. అవి..

- పదసంసర్గ పరీక్ష
- వస్తు ఉపయోగ పరీక్ష
- అదృశ్య ఆకారాల పరీక్ష
- మూడు వివిధ ముగింపులు
- సమస్యలను రూపొందించడం, దత్త సమాచారం ఆధారంగా గణిత సమస్యలను రూపొందించడం.

సి) టోరన్స్ సృజనాత్మక పరీక్షలు

డి) వల్లాస్

**- డా.పి.వి.రామ్, ఎం.ఏ, బి.ఈడి, పి.హెచ్.డి**

**విశాఖ సమాచారమ్ 9553574250**

2nd pages111.qxd 5/20/2025 7:31 PM Page 6



# మందాకృష్ణను కలిసిన పలు ఎంఆర్‌పీఎస్ నేతలు




**విశాఖ సమాచారమ్ / (తాళ్లపూడి మండలం ప్రతినిధి కొల్లి చిన్నబాబు :-**

మాదిగ మహాత్ముడు పద్మశ్రీ అవార్డు గ్రహిత కృష్ణ మాదిగను కొవ్వూరు పట్టణంలోని మాజీ మంత్రివర్యులు ప్రస్తుత ఆంధ్ర రాష్ట్ర ఎస్సి కమిషన్ చైర్మన్ కె.యస్.జవహర్ ఇంటిదగ్గర మర్యాదపూర్వకంగా కలిశారు. తూర్పుగోదావరి జిల్లాలో ఎంఆర్‌పిఎస్ కోసం అసువులుబాసిన ప్రాణాలలో రాజేంద్రప్రసాద్ తండ్రి సిర్రా నాగేశ్వరరావు కూడా ఉన్నారు. కృష్ణన్న వెంటనే త్వరలో మలకపల్లి వెళ్లి సిర్రా రాజేంద్రప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించేందుకు కార్యాచరణ సిద్ధం చెయ్యాలని ఎంఆర్‌పిఎస్ స్టేట్ %‌ఽ% జిల్లా కమిటీకి కృష్ణమాదిగ అల్టిమేట్ జారిచేసారు.

ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల ఇంచార్జి ముమ్మిడివరపు చిన సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షులు గాలింకి రాము ఆధ్వర్యంలో , సిర్రా కృష్ణ, జొన్నకూటి ప్రమోద్, కొల్లి చిన్నబాబు తదితర ఎంఆర్‌పిఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# దళితులకు డీ పట్టా భూములను పునరుద్ధరణ చేయాలి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** జగనన్న రి సర్వేలో మా దళితుల భూములకు డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ లో తొలగించిన డి పట్టా భూములు తిరిగి పునరుద్ధరణ చేయాలని - మరణించిన వారి పేరు మీద ఇచ్చిన పట్టాలను - మేము బతికున్న వారి పేరు మీద మార్చాలని కోరుతూ రావికమతం ఎమ్మార్వో కార్యాలయం వద్ద కుల వ్యవస్థ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22వ తేదీన గర్నెకం సచివాలయం వద్ద దీక్ష కార్యక్రమం నిర్వహిస్తాం అని, రావికమతం మండలం గర్నెకం గ్రామపంచాయతీ పరిధిలో 25 దళిత కుటుంబాలకి 20 ఎకరాల్లో డి పట్టాలు ప్రభుత్వం ఇచ్చింది. ఈ భూమిలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బోర్లు తీయించి మోటర్లు ఏర్పాటు చేశారు, సి ఎల్ డి పి ద్వారా మామిడి తోటలకు మొక్కలు పెంచడానికి, నీరు పోయడానికి ప్రభుత్వం సహాయం చేసింది. దీని ద్వారా మేము మొక్కలపై ఆధారపడి జీవిస్తున్నాము అని,మా సాగులో ఉండి పట్టా కలిగి ఉన్న భూములకు జగనన్న రిసర్వే లో మా గ్రామంలో 9 కుటుంబాల వారికి డిఎల్ఆర్ డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ లో నమోదు చేయలేదు. దానివల్ల పట్టాలు మాకు ఇవ్వలేదు. మిగిలిన కుటుంబాల వారికి 30 సంవత్సరాల క్రితం చనిపోయిన వారి కుటుంబాలు పెద్దలు పేరు మీద పాస్ బుక్ లు ఇచ్చారు. ఈ బుక్కులు బ్యాంకులోకి తీసుకొని వెళ్తే మరణించిన వారికి మేము ఇవ్వని అధికారులు చెబుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులో రెండు దఫాలుగా నిర్వహించారు. నేటికీ సమస్యలు పరిష్కారం చేయలేదు. గతంలో బ్యాంకులో అప్పులు తీసుకొని వ్యవసాయానికి పెట్టుబడి పెట్టాము. తిరిగి రుణాలు కట్టి వేయడంతో డి పట్టా పాస్ పుస్తకాలు వెబ్లాండ్ రికార్డులో లేకపోవడంతో బ్యాంక్ అధికారులు మాకు రుణ లేవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ పథకంలో ఈనెల 20వ తేదీలోగా సచివాలయం వద్ద రైతు భరోసా కేంద్రంలో పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకొని వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ప్రభుత్వం ప్రచారం చేస్తుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ డీఫారంబోవులను అక్రమాలు జరిగాయని భూములన్నిటిని ఫీజింగ్ విధించారు. దీనివల్ల రెవిన్యూ అధికారులకి కలెక్టర్ కి ఎటువంటి అధికారాలు లేవని రావికమతం బి. వెంకటరమణ తాసిల్దార్ వారు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం డి పట్టా భూములు ఫేసింగ్ ఎత్తివేసిన వెంటనే దళితుల సమస్యలు పరిష్కారం చేస్తానని ఆమె ఇచ్చారు ఈ కార్యక్రమానికి కుల వ్యవస్థ వ్యతిరేక పోరాట కమిటీ చెవిటి సూరిబాబు. ఎద్దుల కళ్యాణం. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్యాంబాబు మృతి మాదిగలకు తీరని లోటు



**కాకినాడ సిటీ:** ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన కొండేపూడి శ్యాంబాబు మాదిగ మృతి జాతికి తీరని లోటని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. కాకినాడ మధురానగర్‌లో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల పూర్వ అధ్యక్షుడు కొండేపూడి శ్యాంబాబు మాదిగ సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత శ్యాంబాబు కుటుంబ సభ్యులను మందకృష్ణ పరామర్శించి ధైర్యాన్ని నింపారు. ఎమ్మార్పీఎస్ వర్గీకరణ ఉద్యమాన్ని అడ్డుకున్నది ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచే అన్నారు. అనేక సవాలను ఎదుర్కొని ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో శ్యాంబాబు కీలకపాత్ర పోషించారన్నారు. అనంతరం శ్యాంబాబు చేసిన ఉద్యమాలకు సంబంధించిన ఫొటోలను, శ్యాంబాబు నిలువెత్తు ఫొటోలను కుటుంబ సభ్యులతో కలిసి కృష్ణమాదిగ తిలకించి ఆవిష్కరించారు. జాంబవ నిధికి కొండేపూడి శ్యాంబాబు కుటుంబ సభ్యులు రూ.లక్ష చెక్కును కృష్ణమాదిగకు అందజేశారు. కార్యక్రమానికి కొండేపూడి శ్యాంబాబుమాదిగ కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# ప్రమోద్ మహజన్ కు దళిత రత్న



**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):-** శ్రీ సంతు గురు రవిదాస్ మహారాజ్ ధర్మం కోసం దేశం అంతటా తిరుగుతూ ప్రచారం చేస్తూ కులవివక్ష అంటరానితనం పై మన జాతి కోసం పోరాటం చేసిన మహనీయుల చరిత్రలను తెలంగాణ రాష్ట్రం లోని వారి వారసులకు బోధిస్తూ , బహుజన పేద కుటుంబాల పిల్లలకు ఉచిత అడ్మిషన్లతో విద్యా బుద్ధుల కోసం ఎలాంటి స్వార్థం లేకుండా ప్రతి ఒక్కరికి సహాయం చేస్తున్న మన జాతి వెలుగు ఆకెపోగు ప్రమోద్ మహారాజ్ (మాదిగ) ను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్నా అవార్డ్ ప్రకటించిన సందర్భంగా ప్రమోద్ మహారాజ్ గారికి మా యొక్క శుభాభివందనాలు తెలియజేస్తున్నామని ఏర్పుల నాగరాజ్ (కో - ఆర్డినేటర్ఎం .ఆర్.పీ.ఎస్. ఉప్పల్ నియోజకవర్గం) వారు ఒక ప్రకటనలో తెలియజేసారు.

# అసంఘటిత రంగ కార్మికులకి సమగ్ర చట్టం చేయాలి

## నిరసన కార్యక్రమం నిర్వహించిన సీఐటీయూ




**అచ్చుతాపురం, (విశాఖ సమాచారమ్):-** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9 కి వాయిదా పడిన నేపథ్యంలో దేశవ్యాప్త కార్మిక, కర్షక సంఘాలు చేపడుతున్న నిరసనలలో భాగంగా మంగళవారం అచ్చుతాపురం జంక్షన్లో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ మంగళవారం నిరసన కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము ,మండల కన్వీనర్ కె. సోము నాయుడు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక చట్టాలన్నింటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుకొస్తున్నారు, లేబర్ కోడ్స్ అమలు చేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే కనీస వేతనాలు అమలు కాక, ఉద్యోగ భద్రత లేక కార్మికులు, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వీరి సమస్యలపై నిరసన తెలుపుకు నే అవకాశం కూడా భవిష్యత్తులో కోల్పోతారని, ఇది ఒకరకంగా దేశంలో నిరంకుశ విధానాలను అవలంబించడ మేనని ఆందోళన వ్యక్తం చేశారు ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జూలై 9న సమ్మె చేపట్టనున్నట్టు తెలిపారు, నూతన రోడ్డు రవాణా చట్టం రద్దు చేయాలని, ముఠా కార్మికులకి సమగ్ర చట్టం చేయాలని , ఎస్. ఈ. జెడ్, ఫార్మా పరిశ్రమలలో కార్మిక చట్టాలు అమలు చేయాలని ప్రమాదాల అరికట్టాలని ఎస్.ఈ. జెడ్, ఫార్మా పరిశ్రమల్లో కార్మికులకు భద్రతా పరికరాలు, కనీసవేతనం నెలకు 26,000 ఇవ్వాలని, పరిశ్రమలన్నిటిలోనూ భద్రత ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు ఆటో యూనియన్ నాయకులు కరి .నాయుడు ,తట్మా. రాజు, ముఠా ,ఎస్సి జెడ్ కార్మికులు పాల్గొన్నారు.

# గోదావరిలో స్నానానికి దిగి యువకుడి మృతి



**తాళ్లపూడి (కొవ్వూరు):** గోదావరిలో స్నానానికి వెళ్లి ఓ యువకుడు మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం... చాగల్లు మండలం ధారవరం గ్రామానికి చెందిన గాడి రాకేష్ (17) స్నేహితులతో కలసి కొవ్వూరు మండలం సీతంపేట వద్ద గోదావరిలో స్నానానికి దిగాడు. ఈ నేపథ్యంలో గోదావరిలో గల్లంతయ్యాడు. స్థానికుల సాయంతో అతన్ని బయటకు తీసి నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే రాకేష్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి తండ్రి శ్రీను, తల్లి, ఒక తమ్ముడు, చెల్లి ఉన్నారు. శ్రీను కూలి పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషిస్తున్నట్లు చెబుతున్నారు. మృతి ఘటనపై కొవ్వూరు పోలీసులకు సమాచారం అందాల్సి ఉంది. ఇదిలాఉంటే పలు ప్రాంతాల నుంచి సీతంపేట వద్దకు నిత్యం అధిక సంఖ్యలో స్నానాలకు వస్తున్నారు. ఇక్కడ అనేక మంది ప్రమాదాల బారిన పడుతున్నారని, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నేడు సిరివెన్నెల వారి 70వ జయంతి

సిరివెన్నెల సీ.రా.శా. ప్రపంచంలోని తెలుగు భాషాభి మానులకు పరిచయం అక్కరలేని సినీ గేయ రచయిత. నేడు వారి జయంతి.

సినీ వినీలకాశంలో మూడున్నర దశాబ్దాలు నిరాటంకం గా విరామమెరుగని గేయ రచయితగా ఎన్నో నందులు, ఎన్నెన్నో ఫిల్మ్ ఫేర్ అవ్వార్డులు, రివార్డులే కాక విశిష్ట 'పద్మశ్రీ' పురస్కార గ్రహీత గా తనకంటూ ఒక చెరగని ముద్రవేసుకుని ఎందరో అభిమానుల అభిమానాన్ని దేశ విదేశాలలో చూరగొన్న ఏకైక గేయ రచయిత, సాహితీ స్రష్ట గా నిలిచారు.

సాహిత్యం వారి హితం, వారి నిత్య కృత్యం. అక్షరం ఆయన ఆయుధం అందుకే అక్షర శిల్పిగా, అక్షర యోధుడుగా ఖ్యాతి కెక్కారు, ఎనలేని కీర్తిని కూడగట్టు కున్నారు.

తనకి తానుగా ఏనాడు కీర్తి, కనకం కోసం ప్రాకులాడలేదు. ధనం కన్నా జనం మిన్న అన్నది ఆయన దృక్పథం.

అందుకే వారి కలం నుండి జాలువారిన గేయాలన్ని జన హృదయాలను తాకి చెరగని ముద్ర వేసాయి అని చెప్పక తప్పదు.

అలాగే కుటుంబానికి ప్రాముఖ్యత నిచ్చే వారు 'జగమంత కుటుంబం' నాది సాక్షీ భూతం.

సినీ రంగంలోని చాలా మందిని తన 'మానస పుత్రుడు' అని శంభోడించేవారు.

ఒక 'కృష్ణ వంశీ' ఐనా, ఒక ' త్రివిక్రమ్ శ్రీనివాస్' ఐనా, ఒక 'రామాజోగయ్య శాస్త్రి' ఐనా, చివరకు వారి అల్లుడు, నా ఏకైక కుమారుని కూడా.

నేను చాలా సభలలో విభేడించేవాడిని, బావగారు మీకు ఇద్దరు కుమారులు, నాకు ఒక్కగానొక్క కుమారుడు, వాడిని మీ ఘాతాలోకి వేసుకుంటే ఎలా అని. అందరూ తన వారే గా భావించే వారు.

ఇటు కుటుంబం అటు సమాజం వారి దృష్టిలో రెండు కళ్ళు. ఇక వారి సహధర్మ చారిని 'పద్మావతి' అనునిత్యం కంటికి రెప్పలా వారి వెంట ఉంటూ భార్య గానే కాక వారికి తల్లి లాగ కూడా సపర్యలు చేస్తూ, వేళకు అన్నం ముద్దలుగా చేసి తినిపిస్తూ వారి ఉన్నతికి, అభ్యున్నతికి బాట వేసి భార్య అంటే ఇలా కూడా ఉండ వచ్చు అని సమాజానికి చాటి చెప్పిన మహిమన్వితురాలు పద్మావతి.

ఆయనకు నీశాచరుడు అన్న నామధేయం కూడా వుంది. కేవలం రాత్రి సమయం లోనే వారి కలానికి, మెదడుకు పని చెప్పే వారు.

దర్శకుడు సిత్యువేషణ్ చెప్పక పోతే పాటకు ఉపక్రమించే వారు కాదు.

అందుకే వారిని శ్రీ త్రివిక్రమ్ సిత్యువేషణ్ సీతారామ శాస్త్రి అన్న సందర్భాలు అనేకం.

సాహిత్య వారసుడు వారి ఇంట ఇంకా ఉదభవించక పోయినా వారిరువురు కుమారులు, బహు బుద్ధిమంతులు సినీ రంగంకే అంకితమయ్యారు.

వారి మనుమడు, మా వంసో ద్దారకుడు (నందూరి శివానంద్) బి. టెక్ వారి లేని లోటును సాహిత్య పరంగా భర్తీ చేస్తాడేమో నని వేచి చూడాలి.

ఇక 'త్రివిక్రమ్' అంటే 'శాస్త్రి' గారికి 'శాస్త్రి' గారంటే 'త్రివిక్రమ్' కి ఎనలేని ఆప్యాయతాను రాగాలు.

అసలు సాహిత్య పరంగా వారిరువురూ ముచ్చటించుకొని రోజు ఉండేది కాదు అంటే నమ్మ శఖ్యం కాదు.

సాహిత్యపు అంచులు దాటి వాటి విలువల కోసం పదాన్వేషణ కు చర్చ సాగించే వారు. అలా వారి పరిచయం, వారి సోదరుడు శ్రీరామ శాస్త్రి ఏకైక కుమార్తె 'సౌజన్య' తో పరిణయం కు మార్గం సుగమ మయ్యింది అని చెప్పక తప్పదు.

ఏది ఏమైనా వారు మన అనకాపల్లి వాసి కావడం మన అందరికీ గర్వ కారణం.

నేడు వారి 70వ జయంతి సందర్భంగా వారికి మనందరం నిండు హృదయంతో నిజమైన నివాళులు ఘటిద్దాం.

అమర్ రహే సిరివెన్నెల అమర్ రహే.

**డా. నందూరి రామక్రిష్ణ**

# మనకూ టైం వస్తుంది.. వాళ్లకు సినిమా చూపిస్తాం: వైఎస్ జగన్

**తాడేపల్లి:** రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. "కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు. కేసులకు, జైల్లకూ భయపడ కూడదు. అలా అయితేనే రాజకీయాలు చేయ గలం. తెగువ, ధైర్యం ఉంటేనే రాజకీయాలు చేయ గలం. చంద్రబాబు చేస్తున్న రాజకీయాలు అలా ఉన్నాయి:" అంటూ వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు.

స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో మంగళవారం వైఎస్ జగన్ భేటీ అయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం మున్సిపాలిటీ, పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మున్సిపాలిటీ, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజాప్రతినిధులతో సమావేశమైన వైఎస్ జగన్.. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు.

"మన హయాంలో ఈ తరహా రాజకీయాలు చేయలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మనం స్వీప్ చేశాం. తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీకి 18, మనకు 16. టీడీపీ వాళ్లని లాక్కుందామని ఎమ్మెల్యే అడిగాడు. కాని, మన పార్టీ ఎమ్మెల్యేను మనం హౌస్ అరెస్ట్ చేయించాం. ప్రజాస్వామ్యంగా అక్కడ ఎన్నిక జరిగేలా చూశాం, కాబట్టే అక్కడ టీడీపీ గెలిచింది. రాష్ట్రంలో కులం, మతం, రాజకీయాలు చూడకుండా, చివరకు టీడీపీ వాళ్ల సమస్యలనూ తీర్చాం.

జగనన్నకు చెబుదాం నంబర్‌కు ఫోన్ చేస్తే చాలు వెంటనే స్పందించి పరిష్కారం చూపాం. స్పందన కార్యక్రమం ద్వారా కూడా వివక్ష లేకుండా పరిష్కారాలు చూపాం. అత్యధికంగా టీడీపీ వాళ్లకు చెందిన సమస్యలకు పరిష్కారాలు చూపి మంచి పరిపాలన అందించాం. ఇవాళ చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీచేస్తున్నాడు" అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే.. ఆయన మాటల్లోనే..**

స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

తిరువూరులో సంఖ్యాబలం లేని చోటకూడా టీడీపీ పోటీకి పెట్టి, లాగేసుకునే ప్రయత్నంచేస్తోంది

అయినా సరే మెజార్టీ వైయస్సార్‌సీపీ ఉండడంతే ఎన్నికను ఆపుతున్నారు:

పోలీసులు వైయస్సార్‌సీపీ వాళ్లని అరెస్టు చేస్తున్నారు, టీడీపీ వాళ్లని రోడ్డుపై విడిచిపెడుతున్నారు

సంఖ్యాబలం లేకపోయినా నర్సారావుపేట, కారంపూడిల్లో గెలిచామని ప్రకటించుకున్నారు

కుప్పం మొదలుకుని ఎక్కడ చూసినా ఇలాంటి పరిస్థితే

రాప్తాడులో రామగిరి ఉప ఎన్నికలో అరాచకాలకు అంతులేదు

ప్రజాస్వామ్యంలో ఒక పార్టీ గుర్తుమీద, ఒక పార్టీ బి-ఫాం మీద గెలిచినప్పుడు, సంఖ్యాబలంలేకపోయినా ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నవాళ్లు అక్రమాలను ప్రోత్సహించడం ఎంతవరకూ సమంజసం

పోలీసులను పెట్టి బెదిరిస్తున్నారు

యలమంచిలిలో మన వాళ్లు గట్టిగా నిలబడి గెలుపును సాధించుకున్నారు

ఏ ప్రభుత్వంపైన అయినా వ్యతిరేక రావాలంటే సమయం పడుతుంది

కాని చంద్రబాబుగారి పరిపాలనలో నెలల్లోనే విపరీతమైన వ్యతిరేకత వచ్చింది

మనకన్నా ఎక్కువ చేస్తానని చంద్రబాబు ఎన్నికల్లో హామీ ఇచ్చాడు

జగన్ ఇచ్చేవన్నీ ఇస్తాను, అంతకంటే ఎక్కువ ఇస్తానన్నాడు

కాని వాటన్నింటినీ తుంగలో తొక్కాడు

కాని, మన ప్రభుత్వంలో ప్రతి కార్యకర్త మనం అమలు చేసిన మేనిఫెస్టోతో ప్రతి ఇంటికీ వెళ్లాడు

గడపగడపకూ కార్యక్రమం కింద మూడుసార్లు ప్రతి ఇంటికీ వెళ్లారు:

99శాతం హామీలను అమలు చేసిన పార్టీ భారతదేశ చరిత్రలో వైయస్సార్‌సీపీ మాత్రమే

మనం చేసిన మంచి ఎక్కడకూ పోదు

10 శాతం ప్రజలు చంద్రబాబు ఏదో చేస్తారని నమ్మారు

ఇప్పుడు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు ఫుట్‌బాల్ తన్నినట్టు ఈ ప్రభుత్వాన్ని తంతారు

వైఎస్సార్‌సీపీ మాదిరిగా ప్రతి ఇంటికీ వెళ్లే ధైర్యం టీడీపీకి ఉందా?

హామీల అమలుపై గట్టిగా నిలదీస్తారనే భయం వారికి ఉంది

మాట ఇవ్వడం అంటే వెన్నుపోటు మాత్రమే అని చంద్రబాబుగారు నిరూపించారు

పేదవాడి వైద్యం గురించి ఆలోచించే పరిస్థితి



లేదు

ఆరోగ్య శ్రీని నిర్వీర్యం చేశారు

రూ.3600 కోట్లు పెండింగ్‌లో పెట్టారు

ఆరోగ్య ఆసరాను పూర్తిగా ఎత్తివేశారు

వైద్యంకోసం అప్పులు పాలు అయ్యే పరిస్థితి

ఏ పంటకూ కనీస మద్దతు ధర రావడంలేదు

ప్రభుత్వం రంగంలో వైయస్సార్‌సీపీ తీసుకొచ్చిన కాలేజీలను చంద్రబాబు అమ్మేయడానికి ప్రయత్నిస్తున్నాడు:

కొత్తగా మూడు పోర్టులు నిర్మాణం ప్రారంభించాం

శ్రీకాకుళంలో మూలపేట పోర్టు నిర్మాణాన్ని జోరుగా ముందుకు తీసుకెళ్లాం

ఇప్పుడు ఆమూడు పోర్టులను కమీషన్లకోసం అమ్మేసేందుకు చంద్రబాబు శ్రీకారం చుట్టాడు

ట్రైబల్ ప్రాంతాన్ని అభివృద్ధి పథాన నడిపించాం

ట్రైబల్ ఇంజినీరింగ్ కాలేజీలు, ట్రైబల్ యూనివర్శిటీ, మెడికల్ కాలేజీలు, సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రులు పెట్టాం

బోగాపురం ఎయిర్‌పోర్టుకు గత చంద్రబాబు హయాంలో అనుమతులు లేవు, భూసేకరణ లేదు

మనం అన్నీచేసి 30శాతం పనులు చేశాం

రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా అభివృద్ధి పనులు కేవలం వైయస్సార్‌సీపీ హయాంలోనే జరిగాయి

ఈరోజు ఇవన్నీ నాశనం అయిపోతున్నాయి

వ్యవస్థలను చంద్రబాబు నాశనం చేస్తున్నాడు

ప్రజలను వెన్నుపోటు పొడిచాడు

ఎవరూ ప్రశ్నించకూడదని భయానక పరిస్థితులను తీసుకు వచ్చాడు

రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాడు

ఎవరైనా గొంతు విప్పితే వారిని అణచివేయాలని చూస్తున్నాడు

చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తప్పుడు కేసులు పెడుతున్నారు

తప్పుడు సాక్ష్యాలు, తప్పుడు వాంగ్మూలాలు సృష్టిస్తున్నారు

గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదు

పార్టీలో చురుగ్గా ఉన్న వ్యక్తులపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు

ప్రతి కార్యకర్త కష్టాన్నీ చూస్తున్నాను

జగన్ 2.0లో కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుంది

కోవిడ్ కారణంగా ఐదేళ్లపాలనలో అనుకున్నంతమేర సరిగ్గా చేయలేకపోయాం

ఇవాళ మీ కష్టాలను చూస్తున్నాను

రేపు కచ్చితంగా వైఎస్సార్‌సీపీకి కార్యకర్తే నంబర్ ఒన్

అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి

కొడతానంటే.. కొట్టమనండి

కాని, మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి

కాని, ఆ అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం

రిటైర్డ్ అయిన వారినీ లాక్కుని వస్తాం

దేశం విడిచిపెట్టి వెళ్లినా సరే రప్పిస్తాం

అన్యాయాలు చేసిన ఒక్కొక్కరికి సినిమాలు చూపిస్తాం

మనకూ టైం వస్తుంది

చంద్రబాబు నాటిని విత్తనాలు.. కచ్చితంగా ఈ పరిస్థితులకు దారితీస్తాయి

చంద్రబాబు దుర్మార్గపు పాలనవల్ల తీవ్రంగా ఇబ్బంది పడ్డవారి కథలు వింటే చాలా ఆవేదన కలుగుతోంది

మహిళలను అని చూడకుండా నెలలతరబడి జైళ్లలో పెడుతున్నారు

ఒక కేసులో బెయిల్ వస్తుంది, అది రాగానే మరో కేసు పెడుతున్నారు

ఇలా కేసులు మీదు కేసులు పెడుతన్నారు

వల్లభనేని వంశీ విషయంలో ఇలాగే చేశారు

దళితుడైన ఎంపీ నందిగం సురేష్ విషయంలోనే ఇలాగే దారుణాలు చేస్తున్నారు

సుమారు నెలన్నరకుపైగా జైల్లో ఉండి బయటకు వచ్చిన తర్వాత ఇప్పుడు మళ్లీ కేసుపెట్టి జైల్లో వేశారు

తనను, తన కుటుంబ సభ్యులను తిడితే, ఎందుకు తిట్టావన్నందుకు తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారు

చంద్రబాబు ఇవాళ నాటిన విత్తనం రేపు మహావృక్షం అవుతుందని మరిచిపోవద్దు

రాబోయే రోజుల్లో ప్రజల తరఫున గట్టిగా పోరాటాలు చేద్దాం

వచ్చేది మన ప్రభుత్వమే మంచి రోజులు కచ్చితంగా వస్తాయి.

2nd pages111.qxd 5/20/2025 7:31 PM Page 7



# లోకేశ్‌కి ప్రమోషన్!

- టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చే యోచనలో చంద్రబాబు
- మహానాడులో అధికారికంగా ప్రకటించే అవకాశం
- పార్టీ పొలిట్‌బ్యూరో, ఇతర కమిటీల్లో సీనియర్లకు చెక్
- తన అనుయాయులతో నింపేందుకు లోకేశ్ స్కెచ్



**అమరావతి:** కూటమి ప్రభుత్వంలో అపరిమిత అధికారాలు చెలాయిస్తున్న తన కుమారుడు, మంత్రి లోకేశ్‌కి మరింత ప్రాధాన్యత కల్పించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అనధికారికంగా అన్ని వ్యవహారాల్లో ఆయన మాటే శాసనంగా నడుస్తున్నా, అధికారికంగా సీఎం, డిప్యూటీ సీఎం తర్వాతే ఉన్నారు. దీంతో తనకు మరింత ప్రాధాన్యత కల్పించాలని లోకేశ్ చాలారోజుల నుంచి పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. ఆయన అభీష్టానికి అనుగుణంగానే కొందరు టీడీపీ నేతలు లోకేశ్‌ను సీఎం చేయాలని, పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని, మరికొందరు డిప్యూటీ సీఎం పదవి కేటాయించాలని తరచూ డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న లోకేశ్‌ని వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహానాడులో ఎన్నుకునే అవకాశం ఉన్నట్లు టీడీపీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

**రకరకాల డిమాండ్‌లు.. చివరికి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి?**

కొద్ది నెలల క్రితం లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలనే వాదన పార్టీలో గట్టిగా వినిపించింది. ఆ సమయంలోనే దావోస్ పర్యటనలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ లోకేశ్ తమ భావి ముఖ్యమంత్రి అని ప్రకటించి విమర్శలపాలయ్యారు. మూడు పార్టీల కూటమి ప్రభుత్వంలో లోకేశ్‌కి ఏడాదిలోనే కొత్త పదవి ఇచ్చే విషయంపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఆయన కోరిక నెరవేరలేదని తెలుస్తోంది. కానీ పార్టీ పదవి అనేది ఆ పార్టీ సొంత వ్యవహారం కాబట్టి అందులోనే కీలక పదవి ఇవ్వుడం ద్వారా మరింత ప్రాధాన్యత కల్పించాలని చంద్రబాబు నిర్ణయించినట్లు టీడీపీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. తద్వారా తన తర్వాత తన కుమారుడే అని అధికారికంగా చెప్పినట్లవుతుందనే వాదన కూడా వినిపిస్తోంది. కడపలో ఈ నెల 27 నుంచి జరిగే మహానాడులో లోకేశ్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించడానికి

రంగం సిద్ధమైనట్లు సమాచారం. తద్వారా ఆయన ప్రాధాన్యత మరింత పెరుగుతుందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి.

**పార్టీ కమిటీల్లోనూ భారీ మార్పులు.. సీనియర్లకు చెక్**

ఈ మహానాడులో పార్టీ పొలిట్‌బ్యూరో, అన్ని కమిటీల్లో భారీ మార్పులు చేయనున్నారు. చంద్రబాబు సమకాలీకులుగా ఉన్న నేతలను పక్కన పెట్టి తనకు అనుకూలంగా ఉండే వారిని ఈ కమిటీల్లోకి తీసుకునేందుకు లోకేశ్ అన్ని ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం పొలిట్‌బ్యూరోలో 25 మంది ఉండగా, వారిలో చాలామంది పాతువారే. యనమల రామకృష్ణుడు, అశోక్‌గజపతిరాజు, అయ్యన్నపాత్రుడు, కేఈ కృష్ణమూర్తి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వర్ల రామయ్య, కిమిడి కళా వెంకట్రావు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నక్కా ఆనంద్‌బాబు, గల్లా జయదేవ్, పితాని సత్యనారాయణ, అచ్చెన్నాయుడు, టీడీ జనార్ధన్ వంటి సీనియర్లు ఉన్నారు.

వారిలో పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులుగా ఉన్నా ఏమాత్రం ప్రాధాన్యత లభించడంలేదు. యనుమల రామకృష్ణుడికి ఎమ్మెల్సీ పదవి రెన్యువల్ చేయలేదు. కాకినాడ సెజ్ వ్యవహారంలో ఆయన చంద్రబాబుకు లేఖ రాయడంతో పార్టీ శ్రేణులతో ఆయన్ను తీవ్ర స్థాయిలో అవమానించేలా ప్రెస్‌మీట్లు పెట్టి తిట్టించారు. సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేయించారు. అచ్చెన్నాయుడు, టీడీ జనార్ధన్, గోరంట్ల, సోమిరెడ్డి, కళా, చినరాజప్ప వంటి వారికి చంద్రబాబు అపాయింట్‌మెంట్ కూడా కష్టంగా మారింది.

వీరందరినీ పొలిట్‌బ్యూరో నుంచి తప్పించి కొత్త వారిని నియమించనున్నట్లు సమాచారం. పార్టీ కమిటీల్లోనూ కొత్త వారికి అవకాశం కల్పిస్తామని లోకేశ్ పదేపదే చెబుతున్నారు. ఇందుకోసమే ఇటీవల వరుసగా మూడుసార్లు పార్టీ పదువిలో ఉన్నవారిని ఆ పదవుల్లో కొనసాగించకూడదని పొలిట్‌బ్యూరోలో తీర్మానం చేయించారు. దీంతో సీనియర్లకు చెక్ పెట్టడం ఖాయంగా కనిపిస్తుండడంతో వారు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. పార్టీ కోసం అహర్నిశలూ కష్టపడితే లోకేశ్ కోసం చంద్రబాబు తమను అవమానిస్తున్నారని సీనియర్లు మండిపడుతున్నారు.

# మామూళ్ల మత్తులో విద్యుత్ సిబ్బంది

## సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నాని



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని ఏపీఈపీడీసీఎల్ విద్యుత్ సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నారని మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, రాజాం సర్పంచ్ మరిసానాని ఆరోపించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాజాం గ్రామంలో అక్రమ కట్టడాలుకు పంచాయతీ అనుమతి లేకుండా విద్యుత్ అధికారులు కరెంట్ మీటర్లు ఇస్తున్నారని అన్నారు. స్థానిక వై జంక్షన్లో వాణిజ్య కట్టడాలకు కూడా పంచాయతీ ఎన్‌ఓసి, ఇంటి పన్ను రసీదులు లేకుండానే విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసేస్తున్నారన్నారు. దీనిపై సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. రాజాం పంచాయితీలో ఇటీవల కొత్తగా మంజూరు చేసిన విద్యుత్ కనెక్షన్లపై విచారణ చేయాలన్నారు. స్థానిక విద్యుత్ సిబ్బంది సహకారంతో వివాహాలు, ఇతర శుభ కార్యాల సమయంలో విద్యుత్ చౌర్యం జరుగుతుందన్నారు. వివాహాల సమయంలో సంబంధిత వ్యక్తుల నుండి వసూళ్లు చేస్తున్నారన్నారు. స్థానిక విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రాజాం గ్రామానికి తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వేసవిలో వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మళ్ళాం, ఆర్.బీమవరం, ఆర్. శివరాంపురం ఫీడర్లకు కలపడంతో తమ గ్రామానికి తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా ఫారం -3 దరఖాస్తులలో భారీ అవినీతి జరుగుతుందన్నారు. రాజాం విద్యుత్ సబ్‌స్టేషన్ సిబ్బంది మామూళ్ల మత్తులో మునిగి ప్రజల సమస్యలను గాలికి వదిలేసారని సర్పంచ్ ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు. కాగా ఈ విషయంపై వడ్డాది సబ్ స్టేషన్ ఏఈ రాజుని వివరణ అడగగా గ్రామ పంచాయతీ నుండి ఎన్వోసీ, పన్ను రసీదు లేకుండా కొత్త విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయకూడదు అన్నారు. దీనిపై విచారణ చేసి నిబంధనలకు విరుద్ధంగా కనెక్షన్లు మంజూరు చేస్తే వాటిని రద్దుచేసి బాద్యులుపై చర్యలు తీసుకుంటామని ఏఈ స్పష్టం చేశారు.

# ఉపాధి వేతనదారు మృతి



**పాలకొండ రూరల్:** మండలంలోని వెలగవాడ పంచాయతీ సిరికొండ గిరిజన గ్రామంలో ఉపాధి పనులకు హాజరైన పాలక సరోజిని (54) అకస్మాత్తుగా మృతిచెందింది. గ్రామంలోని ఊరచెరువులో ఉపాధి పనులకు కుమారుడు నారాయణరావుతో కలసి ఆమె వెళ్లింది. మస్తర్లు వేయించిన తరువాత యథావిధిగా వేతనదారులు పనులకు ఉపక్రమించారు. ఈ క్రమంలో సరోజిని అస్వస్థతకు గురై వాంతులు చేసుకుంది. విషయం గమనించిన సహచర వేతనదారులు, బాధితురాలిని కుమారుడితో పాటు ఇంటికి తరలించి, 108కు సమాచారం అందించారు. వాహనం చేరుకుని సిబ్బంది పరీక్షించి సరోజిని మృతి చెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న ఎంపీడీఓ ఎం.విజయరంగారావు, ఉపా?ధి ఏపీఓ ఈశ్వరమ్మ, క్షేత్ర సహాయకుడు బుల్లిబాబు మృతురాలి ఇంటికి వెళ్లి ఘటనపై ఆమె కుమారుడిని అడిగి తెలుసుకున్నారు, ఆ సమాచారం డ్వామా పీడీకి వివరించారు. మృతురాలికి భర్త పెంటయ్య ఉన్నాడు. గ్రామస్తులతో కలిసి పనులు చేస్తూ మృత్యువాత పడడంతో సహచర వేతనదారులు, గ్రామస్తులు కన్నీరు పెట్టుకున్నారు.

# ప్రగతి పథంలో యూనియన్ బ్యాంకు

## మేనేజర్, శ్రావణ్ కుమార్




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** ప్రగతి పథంలో యూనియన్ బ్యాంకు నాగులాపల్లి బ్రాంచ్ పయనిస్తుందని మేనేజర్ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. రీజినల్ ఆఫీస్ ఉన్నతాదికారుల సలహాల మేరకు, సిబ్బంది సహకారాలతో బ్యాంక్ ని ప్రగతి పథంలో నడిపిస్తున్నామని చెప్పారు. అలాగే రైతులకు పంట రుణాలు, గృహరుణాలు అందించి వారి అభివృద్ధికి తొడ్పదుతున్నామని చెప్పారు. బంగారం పై తక్షణమే రుణాలు మంజూరు చేసి వారి అభివృద్ధికి తొడ్ప దుతున్నామని వివరిం చారు.ప్రజా సంక్షేమమే ద్యేయం గా అహర్నిశలు కృషి చేస్తున్న యూనియన్ బ్యాంక్ మాత్రమే నని ఒక్కనించారు. పొదుపు చేసుకోమని అవగాహన కల్పిస్తున్నామన్నారు.అలాగే ముద్ర ఋణములు,వాహన ఋణములు, డ్వాక్రా ఋణములు,పాడి పశువులు ఋణములు మంజూరు చేసి పాడి పరిశ్రమకు, పాడి రైతులకు ఎంతో సహాయకారిగా ఉంటుందన్నారు. ఖాతా దారుల సేవలో ఇతోధికంగా సేవలు అందిస్తున్నామని మేనేజర్ ఎమ్. శ్రావణ్ కుమార్ తెలియజేశారు.

# చురుగ్గా నైరుతి రుతుపవనాలు.. ముందుగానే తొలకరి!

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** దేశవ్యాప్తంగా ఈ ఏడాది వర్షాలు ముందుగానే పలకరించనున్నాయి. ఐదు రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) స్పష్టం చేసింది. దక్షిణ, మధ్య, ఈశాన్య బంగాళాఖాతంలో విస్తరించిన రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నట్లు ఐఎండీ తెలిపింది. మే 25వ తేదీ నాటికి నైరుతి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని ఐఎండీ స్పష్టం చేసింది.

ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో వచ్చే వారం రోజులు వర్షాలు ఉధృతి కొనసాగే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పేర్కొంది. కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాలు, వైఎస్సార్, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది.

దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలకు అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 55 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు. రేపల్లెలో 9 సెం.మీ వర్షపాతం నమోదైంది.

# కృష్ణ మాదిగ చేతులమీద అరుంధతీయులు అసామాన్యులు పుస్తక ఆవిష్కరణ




**విశాఖ సమాచారమ్ / (తాళ్లపూడి మండలం ప్రతినిధి కొల్లి చిన్నబాబు :-**

మాదిగ మహాత్ముడు పద్మశ్రీ అవార్డు గ్రహిత మందా కృష్ణ మాదిగ అన్న చేతులమీదుగా డాక్టర్ జొన్నకూటి వెంకట ప్రమోద్ కుమార్ రూపొందించిన అరుంధతియులు అసామాన్యులు అనే పుస్తకం ఆవిష్కరణ ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సి కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ ఉన్నారు.

జిల్లా ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు గెడ్డం వినోద్, జిల్లా ఉప-అధ్యక్షులు గాలింకి రాము, జిల్లా చర్మకార సంఘ అధ్యక్షులు సిర్రా రాజేంధ్రప్రసాద్, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు సిర్రా కృష్ణ, ఎంఆర్‌పిఎస్ నాయకులు కొల్లి చిన్నబాబు, ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు పుస్తకం ఆవిష్కరించబడింది.

# వచ్చే ఏడాది నుంచి సరికొత్త డిగ్రీ కోర్సులు

**అమరావతి:** వచ్చే విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ విద్యార్థులు సైతం మైనర్ సబ్జెక్టుగా క్వాంటం కంప్యూటింగ్, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్ కోర్సులను చదివేయొచ్చు. ఇప్పటి వరకు బీటెక్ వంటి సాంకేతిక విద్య చదివే వారికి మాత్రమే అందుబాటులో ఉన్న ఈ కోర్సులను సాధారణ డిగ్రీ విద్యార్థులకూ ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోంది. ఈ మేరకు డిగ్రీలో కొత్త సిలబస్‌ను తీసుకొచ్చేందుకు ఉన్నత విద్యామండలి చేస్తున్న కసరత్తు తుది దశకు చేరింది. ప్రస్తుతం ఉన్న సింగిల్ మేజర్ స్థానంలో డబుల్ మేజర్ విధానాన్ని తీసుకురాబోతుంది.

ఈ విధానం అమలు, సిలబస్ రూపకల్పనపై ఉన్నత విద్యామండలి ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ వెంకయ్య ఆధ్వర్యంలోని కమిటీ నివేదిక సమర్పించింది. దీనిపై మండలి ఛైర్మన్ మధుమూర్తి సోమవారం విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో ఆన్‌లైన్ సమావేశం నిర్వహించారు. డిగ్రీలో తీసుకొస్తున్న మార్పులపై వీసీలకు వివరించి, వారి నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు. ఉన్నత విద్యలో సంస్కరణల పేరుతో గత ప్రభుత్వం సింగిల్ మేజర్ సబ్జెక్టు విధానాన్ని తీసుకురాగా.. ఈ విధానంలో అన్ని రకాల సబ్జెక్టులను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలంటే ఎందరు అధ్యాపకులు అవసరమన్నది పట్టించుకోలేదు.

ఫలితంగా కొన్ని ప్రభుత్వ కళాశాలల్లో కొన్ని సబ్జెక్టులు, మరికొన్నింటిలో ఇంకొన్ని పెట్టడంతో నచ్చిన సబ్జెక్టు చదివేందుకు దూరం వెళ్లలేక చాలామంది ప్రైవేట్ కళాశాలలకు వెళ్లిపోయారు. ఇప్పుడు ఈ విధానంలో మార్పు చేస్తూ విశ్వవిద్యాలయాల నిధుల సంఘం(యూజీసీ) సూచనల ప్రకారం ఉన్నత విద్యామండలి డబుల్ మేజర్ సబ్జెక్టు విధానాన్ని తీసుకొస్తోంది.

**రెండు సబ్జెక్టులు ప్రధానంగా..**

డిగ్రీలో విద్యార్థులు వారికి నచ్చిన రెండు సబ్జెక్టులు ప్రధానంగా చదవాల్సి ఉంటుంది. ప్రధాన మేజర్‌కు 48 క్రెడిట్లు, రెండో మేజర్‌కు 32 క్రెడిట్లు ఉంటాయి. దాదాపు రెండింటికీ సమ ప్రాధాన్యం వస్తుంది. ఫలితంగా రెండు సబ్జెక్టులను అభ్యర్థులు నేర్చుకుంటారు. ఈ రెండింటిలో ఏదో ఒక సబ్జెక్టు ప్రధానంగా పోస్టు గ్రాడ్యుయేషన్ (పీజీ) చదువుకోవచ్చు.

డబుల్ మేజర్‌తో పాటు మైనర్ సబ్జెక్టులూ ఉంటాయి. ఇందులో క్వాంటం కంప్యూటింగ్, ఏఐ, మెషిన్ లెర్నింగ్‌ను ప్రవేశపెడుతున్నారు. వీటిలో బీఎస్సీ కంప్యూటర్స్ వాళ్లకు క్వాంటం కంప్యూటింగ్‌ను తప్పనిసరి చేయనున్నారు. మిగతా ప్రోగ్రామ్స్ వారికి అవి ఐచ్ఛికంగా ఉంటాయి. బీఏ, బీకాం వాళ్లు సైతం ఆసక్తి ఉంటే వీటిని ఎంపిక చేసుకోవచ్చు. నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లోనూ కొత్తగా డిజైన్ థింకింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్‌ను తీసుకొస్తున్నారు. ప్రస్తుత ఉద్యోగావకాశాల్లో ప్రాబ్లమ్ సాల్వింగ్ ప్రాధాన్యంగా ఉంది.

సాధారణ డిగ్రీ విద్యార్థులు సైతం ఇలాంటి వాటిని నేర్చుకుంటే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఉన్నత విద్యామండలి భావిస్తోంది. పరిశ్రమలన్నీ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నందున విద్యార్థులకు వీటిపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో వీటిని తీసుకొస్తున్నారు. ఈ కొత్త కోర్సులు, మార్పులపై అధ్యాపకులకు శిక్షణ సైతం ఇవ్వనున్నారు.

**ఇంటర్న్‌షిప్‌లో మార్పు..**


2020-21 నుంచి డిగ్రీలో మూడు విడతల ఇంటర్న్‌షిప్‌ను తీసుకొచ్చారు. మొదటి ఏడాది పూర్తయ్యాక వేసవి సెలవుల్లో రెండు నెలల కమ్యూనిటీ సర్వీసు ప్రాజెక్టు చేయాలి. రెండో ఏడాది పూర్తయ్యాక సెలవుల్లో రెండు నెలలపాటు తాము చదువుతున్న సబ్జెక్టులపై రెండో ఇంటర్న్‌షిప్ చేయాలి. మూడో ఏడాదిలో ఐదు లేదా ఆరో సెమిస్టర్‌లో సెమిస్టర్ ఇంటర్న్‌షిప్‌ను తెచ్చారు. మూడు విడతలుగా ఉన్న దీన్ని ఇప్పుడు ఒక్క సెమిస్టర్‌కే పరిమితం చేసేలా ప్రణాళిక రూపొందించారు.

రెండు స్వల్పకాలిక ఇంటర్న్‌షిప్‌ల వల్ల విద్యార్థులకు ఎలాంటి ప్రయోజనం ఉండటం లేదని అధికారుల పరిశీలనలో తేలడంతో తాజా నిర్ణయం తీసుకున్నారు. వీటన్నింటితో నూతన కరిక్యులం రూపొందించిన ఉన్నత విద్యామండలి దీన్ని ప్రభుత్వానికి సమర్పించనుంది. ఆ తర్వాత సర్కారు ఉత్తర్వులు ఇస్తే.. వర్సిటీలు అకడమిక్ విభాగంలో ఆమోదం తీసుకొని, అమలు చేయాల్సి ఉంటుంది.

# సీహెచ్‌ఓల వినూత్న నిరసన



తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ 21 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు (సీహెచ్‌ఓ) వినూత్నంగా ఆందోళన నిర్వహించారు. బొమ్మూరులోని కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో సూర్య నమస్కారాలు వేస్తూ, ఒంటికాలిపై నిలుచుని నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి, తమ సమస్యలు పరిష్కరించాలని ఏపీ మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎంఎల్‌హెచ్‌పీ)/సీహెచ్‌ఓ అసోసియేషన్ (ఏపీఎంసీఏ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టి.మమత ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సమస్యలు సానుకూలంగా పరిష్కరించేంత వరకూ సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. ఆరేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న సీహెచ్‌ఓలను నిబంధనల ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని, నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులతో సమానంగా వేతన సవరణ చేయాలని, కోత లేకుండా క్రమం తప్పకుండా పని ఆధారిత ప్రోత్సాహకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# వన ప్రేమికుడు సుందర్‌లాల్ బహుగుణ

## నేడు వర్ధంతి

సుందర్‌లాల్ బహుగుణ గాంధేయవాది, ఉద్యమకారుడు, పర్యావరణవేత్త. ఈయన చిప్కో ఉద్యమానికి నాయకత్వం వహించాడు. చెట్టు, పర్యావరణం, మానవ సమాజం అంటూ అందరికీ అర్థమయ్యే రీతిలో చిప్కో ఉద్యమాన్ని చేపట్టాడు. కొన్నేళ్లుగా హిమాలయాలలో అడవుల సంరక్షణ కోసం పోరాడుతున్నాడు. మొదట 1970 లలో చిప్కో ఉద్యమంలో సభ్యుడిగా, తరువాత 1980 ల నుండి 2004 ప్రారంభం వరకు టెహ్రీ ఆనకట్ట వ్యతిరేక ఉద్యమానికి నాయకత్వం వహించాడు. ఈయన భారతదేశ ప్రారంభ పర్యావరణవేత్తలలో ఒకడు, తరువాత అతను చిప్కో ఉద్యమంతో సంబంధం ఉన్న ప్రజలతో కలిసి పెద్ద ఆనకట్టలకు వ్యతిరేకంగా పర్యావరణ సమస్యలపై ఉద్యమాలను చేపట్టడం ప్రారంభించారు. వృక్షాలే కాదు.. అంతరించిపోతున్న జంతు, పక్షి జాతుల పరిరక్షణ కోసం పరితపించారాయన.

సుందర్‌లాల్ బహుగుణ 1927 జనవరి 9 న ఉత్తరాఖండ్ లోని టెహ్రీ సమీపంలో ఉన్న మరోడా గ్రామంలో జన్మించాడు. ప్రారంభంలో, ఈయన అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడాడు. తరువాత 1965 నుండి 1970 వరకు మద్యపాన వ్యతిరేక ఉద్యమాన్ని గిరిజన మహిళలతో కలసి చేపట్టాడు. ఈయన పదమూడేళ్ళ వయసులో, అహింస సందేశాన్ని వ్యాప్తి చేసే జాతీయవాది అయిన శ్రీ దేవ్ సుమన్ మార్గదర్శకత్వంలో సామాజిక కార్యకలాపాలను ప్రారంభించాడు. బహుగుణ 1947 కి ముందు వలసరాజ్యాల పాలనకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాడు. వీరు తన జీవితంలో గాంధేయ సూత్రాలను అవలంబించాడు. ఈయన వివాహానంతరం గ్రామీణ ప్రజల మధ్య నివసించాలనీ, గ్రామంలో ఆశ్రమం ఏర్పాటు చేయాలనే షరతుతో విమ్లాను వివాహం చేసుకున్నాడు. గాంధీ స్ఫూర్తితో, హిమాలయ అడవులు, కొండల గుండా 4,700 కిలోమీటర్లకు పైగా కాలినడకన ప్రయాణించి, హిమాలయాల దుర్బలమైన పర్యావరణ వ్యవస్థపై మెగా అభివృద్ధి ప్రాజెక్టులు చేసిన నష్టాన్ని, తరువాత గ్రామాల్లో సామాజిక జీవితం క్షీణించడాన్ని గమనించాడు.

చెట్లు, అటవీ ప్రాంతాలను అటవీ కాంట్రాక్టర్లు కొట్టివేయకుండా కాపాడే ప్రయత్నంలో చిప్కో ఉద్యమం 1974 మార్చి 26 న ఉత్తరప్రదేశ్‌లో ఆకస్మికంగా ప్రారంభమైంది. హిందీలో, " చిప్కో " అంటే కౌగలింత లేదా ఆలింగనం అని అర్థం. చెట్లను కొట్టివేస్తున్నప్పుడు ప్రజలు చెట్లకు అంటుకోవడం ప్రారంభించారు.

కర్ణ ప్రయాగ దగ్గర అడవుల్లో చెట్లను కొట్టివేసి 'పైన్' చెట్లను పెంచుదామని ప్రభుత్వ అధికారులు ప్రయత్నించినపుడు అక్కడి ప్రజలతో కలిపి విజయవంతంగా నిరోధించాడు. ఇలా బహుగుణ నేతృత్వంలో చిప్కో ఉద్యమం ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ అంతటా వ్యాపించింది. గాంధేయ సత్యాగ్రహ విధానాల్లోనే నడిపినందున ఈ ఉద్యమాన్ని 'అడవి సత్యాగ్రహం' అని పిలిచేవారు. గిరిజనులు అడవులను రక్షించుకోవాలనే లక్ష్యంతో ఈ ఉద్యమం మొదలైంది. మొదట చెట్లను రక్షించే ఉద్యమంగా, తర్వాత ఆర్థిక ఉద్యమంగా మారి చివరకు పర్యావరణ పరిరక్షణ ఉద్యమంగా రూపుదిద్దుకుంది.

చిప్కో ఉద్యమం తరువాత కర్ణాటకలోని అప్పికో ఉద్యమానికి ప్రేరణనిచ్చింది. చిప్కో ఉద్యమం ఈయన చేసిన పర్యావరణ వాదానికి చేసిన కృషిలో ఒకటిగా నిలిచింది. చిప్కో ఉద్యమ సమయంలో వీరు "పర్యావరణ శాస్త్రం శాశ్వత ఆర్థిక వ్యవస్థ" అనే నినాదాన్ని సృష్టించాడు. 1981 నుండి 1983 వరకు చేపట్టిన 5,000 కిలోమీటర్ల హిమాలయాల గుండా చేపట్టిన పాదయాత్ర ద్వారా సుందర్‌లాల్ బహుగుణ ఉద్యమానికి ప్రాముఖ్యతనిచ్చాడు. గ్రామం నుండి గ్రామానికి ప్రయాణించి, ఉద్యమానికి మద్దతును పొందాడు. అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీతో ఆయనకు కలిసేందుకు నిర్ణీతమైన సమయం ఇచ్చింది. 1983లో జరిగిన ఈ సమావేశంలో జరిగిన ఒప్పందం ప్రకారం ఇందిరాగాంధీ తరువాత 15 సంవత్సరాల వరకు పచ్చని చెట్లను నరికివేయడానికి నిషేధం విధించింది.

వీరు దశాబ్దాలుగా టెహ్రీ ఆనకట్ట వ్యతిరేక నిరసనలకు నాయకత్వం వహించాడు. ఈ ఉద్యమంలో అతను సత్యాగ్రహ పద్ధతులను ఉపయోగించాడు. తన నిరసనకు గుర్తుగా పదేపదే భగీరథి నది ఒడ్డున నిరాహార దీక్షలు చేశాడు. ఆనకట్ట పర్యావరణ ప్రభావాలపై సమీక్ష కమిటీని నియమిస్తామని అప్పటి ప్రధాని పివి నరసింహారావు ఇచ్చిన హామీ మేరకు 1995 లో అతను చేపట్టిన 45 రోజుల పాటు ఉపవాస కార్యక్రమాన్ని నిలిపివేశారు. ఆ తరువాత అతను మరొక సుదీర్ఘ ఉపవాసానికి వెళ్ళాడు. ప్రధాన మంత్రి హెచ్.డి.దేవేగౌడ పదవీకాలంలో రాజ్ ఘాట్ లోని గాంధీ సమాధి వద్ద 74 రోజులు ఉపవాస దీక్ష కొనసాగింది. . ఈ ప్రాజెక్ట్ సమీక్షకు వ్యక్తిగత బాధ్యత అతనికి ఇచ్చారు. ఏదేమైనా, సుప్రీంకోర్టులో ఒక దశాబ్దం పాటు కొనసాగిన కోర్టు కేసు ఉన్నప్పటికీ, 2001 లో టెహ్రీ ఆనకట్ట వద్ద పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. తరువాత 2001 ఏప్రిల్ 20న అతన్ని అరెస్టు చేశారు.

చివరికి, ఆనకట్ట జలాశయం 2004 లో నింపడం ప్రారంభమైంది. 2004 జూలై 31 న కోటి వద్ద కొత్త నివాసానికి తరలి వెళ్లారు . తరువాత అయన ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్ కు మారారు.

1981లో భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రదానం చేసింది. కానీ అతను దానిని తిరస్కరించాడు.

1987లో రట్ లైవ్‌లీ హుడ్ పురస్కారం ( చిప్కో ఉద్యమం ) అందుకున్నారు. 1986లో నిర్మాణాత్మక పనికి జమ్నాలాల్ బజాజ్ అవార్డు . 1989లో డాక్టర్ ఆఫ్ సోషల్ సైన్సెస్ గౌరవ డిగ్రీని ఐఐటి రూర్కీ ప్రదానం చేసింది.

2009లో పర్యావరణ పరిరక్షణకు భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు పొందారు

వీరు కరోనా వ్యాధి కారణంగా 2021, మే 21న మరణించారు ..

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**

2nd pages111.qxd 5/20/2025 7:31 PM Page 8



# క్రీడా సమాచారమ్

## అభిషేక్ శర్మతో గొడవ.. దిగ్వేశ్ రాఠీపై సస్పెన్షన్ వేటు



ఐపీఎల్ 2025లో భాగంగా మే 19 జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ బ్యాటర్ అభిషేక్ శర్మతో గొడవకు దిగినందుకు గానూ లక్నో బౌలర్ దిగ్వేశ్ సింగ్ రాఠీపై ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చర్యలు తీసుకుంది. రాఠీ మ్యాచ్ ఫీజులో 50 శాతం కోత విధించడంతో పాటు ఓ మ్యాచ్ సస్పెన్షన్ విధించింది. రాఠీ కవ్వింపులకు ప్రతిగా స్పందించిన అభిషేక్ కూడా మ్యాచ్ ఫీజులో 25 శాతం కోతకు గురయ్యాడు. అభిషేక్ ఖాతాలో ఓ డీమెరిట్ పాయింట్ కూడా జమయ్యింది.

సస్పెన్షన్ కారణంగా రాఠీ లక్నో తదుపరి ఆడబోయే మ్యాచ్‌లో (మే 22న గుజరాత్‌తో) ఆడలేడు. ఈ సీజన్‌లోనే ఐపీఎల్ అరంగేట్రం చేసిన 23 ఏళ్ల రాఠీ.. సీజన్ ప్రారంభం నుంచి చాలా సార్లు ఐపీఎల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను ఉల్లంఘించి గవర్నింగ్ కౌన్సిల్ ఆగ్రహానికి గురయ్యాడు. తాజా ఘటనతో ఈ సీజన్‌లో రాఠీ డీ మెరిట్ పాయింట్ల సంఖ్య ఐదుకు చేరింది. ఈ కారణంగా అతనిపై ఓ మ్యాచ్ సస్పెన్షన్ వేటు పడింది. ఓ సీజన్‌లో మూడు సార్లు కోడ్‌ను ఉల్లంఘిస్తే ఓ మ్యాచ్ సస్పెన్షన్ విధిస్తారు. రాఠీ ఈ సీజన్‌లో పంజాబ్ (1), ముంబైతో (2) జరిగిన మ్యాచ్‌ల్లోనూ కోడ్‌ను ఉల్లంఘించి డిమెరిట్ పాయింట్లు మూటగట్టుకున్నాడు.

కాగా, దిగ్వేశ్ రాఠీ వికెట్ తీసిన ప్రతిసారి నోట్ బుక్ సెలబ్రేషన్స్ జరుపుకోవడం మేనరిజంగా పెట్టుకున్నాడు. ఎవరి వికెట్ తీసినా ఇదే తంతు కొనసాగిస్తూ వచ్చాడు. తాజాగా సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ అభిషేక్ శర్మ వికెట్ తీసిన ఆనందంలో ఇదే పని చేశాడు. అయితే ఈసారి రాఠీ నోట్ బుక్ సెలబ్రేషన్స్ కాస్త శృతి మించాయి. అభిషేక్‌తో అతను చాలా అవమానకరంగా ప్రవర్తించాడు. వికెట్ తీశాక వెళ్లు.. వెళ్లు అన్నట్లు సైగ చేశాడు. దీంతో పాటు నోటికి కూడా పని చెప్పాడు.

రాఠీ ఇంతలా రియాక్ట్ కావడానికి అంతకుముందు అభిషేక్ బాదిన బాదుడే కారణం. రవి బిష్ణోయ్ వేసిన ఇన్నింగ్స్ 7వ ఓవర్‌లో అభిషేక్ వరుసగా నాలుగు సిక్సర్లు బాదాడు. ఆతర్వాత ఓవర్‌లో బంతినందుకున్న రాఠీ.. అభిషేక్‌ను తొలి బంతికే ఔట్ చేశాడు. ఈ క్రమంలో నోట్ బుక్ సెలబ్రేషన్స్ చేసుకుని ఓ మ్యాచ్ సస్పెన్షన్‌కు గురయ్యాడు. మ్యాచ్ అనంతరం రాజీవ్ శుక్లా రాజీ కుదుర్చడంతో అభిషేక్, రాఠీ కరచాలనం చేసుకుని, కలియతిరగడం కొసమెరుపు.

ఇదిలా ఉంటే, నిన్నటి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ చేతిలో ఓటమిపాలైన లక్నో ప్లే ఆఫ్స్ రేసు నుంచి అధికారికంగా నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో.. ఓపెనర్లు మిచెల్ మార్ష్ (65), ఎయిడెన్ మార్క్రమ్ (61) అర్ధ సెంచరీలతో రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది.

అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన సన్‌రైజర్స్ 18.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. అభిషేక్ శర్మ తన సహజ శైలిలో ఊచకోత (20 బంతుల్లో 59బీ 4 ఫోర్లు, 6 సిక్సర్లు) కోసి సన్‌రైజర్స్ గెలుపుకు బలమైన పునాది వేశాడు. మధ్యలో ఇషాన్ కిషన్ (35), క్లాసెన్ (47), కమిందు మెండిస్ (32 రిటైర్డ్ హర్ట్) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌లు ఆడగా.. అనికేత్ వర్మ (5 నాటౌట్), నితీశ్ రెడ్డి (5 నాటౌట్) మ్యాచ్‌లను లాంఛనంగా ముగించారు. లక్నో బౌలర్లలో దిగ్వేశ్ రాఠీ 2, విలియమ్ ఓరూర్కీ, శార్దూల్ ఠాకూర్ తలో వికెట్ పడగొట్టారు.

## ఐపీఎల్‌లో 43 ఏళ్ల ధోనీ, 14 ఏళ్ల సూర్యవంశీ



దిల్లీ : దిల్లీ వేదికగా మంగళవారం రాత్రి 7:30 గంటలకు అరుణ్ జైట్లీ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ , రాజస్థాన్ రాయల్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఓ ఆసక్తికరమైన అంశం చోటుచేసుకుంది.

ఐపీఎల్ 2025లో అతిపెద్ద వయస్కుడైన ధోనీ చెన్నై తరఫున, అతి పిన్న వయస్కుడైన వైభవ్ సూర్యవంశీ రాజస్థాన్ తరఫున తలపడ్డారు. ఐపీఎల్ పునఃప్రారంభం తర్వాత మిగిలిన మ్యాచ్‌లను కేవలం 6 వేదికల్లో నిర్వహించాలని బీసీసీఐ నిర్ణయించింది. ఈనేపథ్యంలో చెపాక్ స్టేడియంలో జరగాల్సిన చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ దిల్లీకి మార్చారు. ధోనీకి ఇదే చివరి ఐపీఎల్ సీజన్ అని వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో భారీగా అభిమానులు స్టేడియానికి తరలివచ్చారు. ఈ మ్యాచ్‌లోనే ఐపీఎల్ 2025 సీజన్‌లో అతి పెద్ద వయస్కుడైన ధోనీ (43), ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలోనే అతిపిన్న వయస్కుడైన వైభవ్ సూర్యవంశీ (14) తలపడ్డారు.

ఇంతకుముందు గువాహటి వేదికగా మార్చి 30న చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య పోరు జరిగింది. ఈ మ్యాచ్‌లో చెన్నై తరఫున ధోనీ పాల్గొన్నప్పటికీ, రాజస్థాన్ తుదిజట్టులో వైభవ్ సూర్యవంశీ స్థానం సంపాదించలేకపోయాడు. వైభవ్ ఈ సీజన్ మధ్యలో తన ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. తన దూకుడైన ఆటతీరుతో ఆకట్టుకుంటున్నాడు.

## గాలి జనార్ధన్ రెడ్డి తనయుడు కిరీటి హీరోగా 'జూనియర్'



కర్ణాటక మాజీ మంత్రి, పారిశ్రామికవేత్త గాలి జనార్ధన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'జూనియర్'. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటించగా, జెనీలియా కీలక పాత్ర పోషించారు. వారాహి చిత్రం బ్యానర్‌పై రజనీ కొర్రపాటి నిర్మించిన ఈ చిత్రం తెలుగు, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో జూన్ 18న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమాలోని 'లెట్స్ లివ్ దిస్ మూమెంట్... లెట్స్ లవ్ దిస్ మూమెంట్..' అనే సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను బెంగళూరులో నిర్వహించారు. సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ స్వరకల్పనలో శ్రీమణి సాహిత్యం అందించిన ఈ పాటను జస్ప్రీత్ జాజ్ పాడారు. విజయ్ పొలాకి నృత్య రీతులు సమకూర్చారు.

ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో హీరో కిరిటీ రెడ్డి మాట్లాడుతూ%-% "చాలా మంచి సినిమా తీశాం. 'జూనియర్'లోని ప్రతి మూమెంట్‌ని ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు. ఈ సినిమా షూటింగ్ టైమ్‌లో నాకు గాయమైంది. దాంతో కోలుకోడానికి ఏడాది పట్టింది. ఈ కారణంగా ఈ సినిమా రిలీజ్ ఆలస్యమైంది. లెజెండరీ యాక్టర్ వి. రవిచంద్రన్‌గారు మమ్మల్ని సపోర్ట్ చేసేందుకు ఈ సినిమాలో నటించారు" అని తెలిపారు.

"మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. ఈ సినిమా కోసం కిరీటి చాలా హార్డ్ వర్క్ చేశాడు" అని తెలిపారు వి. రవిచంద్రన్. "రవిచంద్రన్, సెంథిల్, దేవిశ్రీప్రసాద్‌గార్లు వంటి సీనియర్స్ ఉండటం వల్ల మా 'జూనియర్' సినిమా ఫస్ట్ క్లాస్‌లో పాస్ అవుతుందని నమ్ముతున్నాను" అని చెప్పారు రాధాకృష్ణ. "కిరీటి యాక్షన్, డ్యాన్సింగ్ స్కిల్స్ చాలా సర్‌ప్రైజ్ చేశాయి. నటుడిగా అతనికి గొప్ప భవిష్యత్ ఉంది" అన్నారు దేవిశ్రీ ప్రసాద్. ఈ వేడుకలో కొరియోగ్రఫర్ విజయ్ ?ోలాకి, ఛాయాగ్రాహకుడు సెంథిల్ కుమార్ మాట్లాడారు.

## ప్రపంచ తూనికల కొలతల దినోత్సవ ముగింపు సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** మంగళవారం విశాఖలో పబ్లిక్ లైబ్రరీ లో ప్రపంచ తూనికల కొలతల దినోత్సవం ముగింపు కు మూడు జిల్లాల అధికారులు జాయింట్ కంట్రోలర్ రాజేష్ కుమార్ డిప్యూటీ కంట్రోలర్ రవి కుమార్, ఫెడ్కో చైర్మన్ మర్రి సత్యనారాయణ ఆసరా ప్రెసిడెంట్ శత్రుఘ్నుడు, డా.బీరామారావు పాల్గొన్నారు.

## కొవ్వూరులో ఘనంగా మినీ మహానాడు



**కొవ్వూరు, (విశాఖ సమాచారమ్):- కొవ్వూరు మండల రిపోర్టర్ మెరిపో రాజు):**

కొవ్వూరు పట్టణంలోని లీటరరీ క్లబ్ నందు కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు , పెండ్యాల అచ్యుతరామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు సీనియర్ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలనుద్దేశించి కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు గొర్రెల శ్రీధర్ టూమెన్ కమిటీ సభ్యులు కంఠమని రామకృష్ణ ,మున్సిపాలిటీ మాజీ.,చైర్మన్ సూరపనేని చిన్ని , ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 3వ జోన్ పరిధిలోని వీధివిక్రయదారుల నమోదు తప్పనిసరి

### 3వ జోన్ జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 3వ జోన్ పరిధిలోని వీధివిక్రయదారులు వారి వివరాలను తప్పనిసరిగా మే 23వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని జీవీఎంసీ 3వ జోన్ జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

మూడవ జోన్ పరిధిలోని ప్రస్తుతం ఉన్న వీధివిక్రయదారులు, కొత్త వీధి విక్రయదారులు తప్పనిసరిగా వారి వివరాలను స్థానిక సచివాలయం వార్డ్ వెల్ఫేర్ కార్యదర్శి వద్ద ఈనెల అనగా మే 23వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సర్వే ద్వారా ప్రస్తుతం ప్రభుత్వం అందించే పథకాలు వీధివిక్రయదారులకు అందుబాటులోనికి వస్తాయని సర్వేలో నమోదైన వారికి వెండింగ్ కార్డు, వెండింగ్ సర్టిఫికేట్ ప్రభుత్వం అందిస్తుందని ఇది వీధివిక్రయదారులకు గుర్తింపు పత్రంగా పనిచేస్తుందని తెలిపారు. కావున వీధివిక్రయదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందించే సహాయాన్ని పొందేందుకు ప్రతి ఒక్క వీధి విక్రయ దారుడు తమ వివరాలను మే 23వ తేది లోగా వారి పేర్లను నమోదు చేసుకోవాలని జోన్ల కమిషనర్ తెలిపారు.

## భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై వడివడిగా అడుగులు



**ఇంటర్నెట్ డెస్క్:** భారత్, అమెరికాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం మొదటి దశను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇరుదేశాలు చర్చలను ముమ్మరం చేశాయి. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్‌తో సమావేశమయ్యారు. మొదటి దశ ఒప్పందాన్ని త్వరగా పూర్తి చేసే దిశగా తమ మధ్య ఫలప్రదమైన చర్చలు జరిగాయని ఎక్స్ వేదికగా తెలిపారు.

మంత్రుల స్థాయి సమావేశాల అనంతరం రెండు దేశాల ప్రధాన సంధానకర్తల మధ్య చర్చలు ఈనెల 22 వరకు నిర్వహించనున్నారు. ఈ ఏడాది సెప్టెంబరు-అక్టోబరు నాటికి తొలి దశ ఒప్పందాన్ని ఖరారు చేయాలనే లక్ష్యంతో ఉన్నారు. ఈ చర్చల్లో ప్రధానంగా పరస్పర మార్కెట్ల వినియోగం.. స్థానిక నిబంధనల అమలు, టారిఫ్ మినహాయింపులకు పరిమితులపై ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.

ఈ ఒప్పందంలో భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ప్లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, రసాయనాలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రోకెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. ఈ ఒప్పందం కోసం రెండు దేశాలు నిబంధనల్ని ఖరారు చేశాయి. ఇందులో సుంకాలు, వస్తువులు, సేవలు, సుంకేతర అడ్డంకులు, కస్టమ్స్ వంటి అంశాలు ఉన్నాయి.

అమెరికా.. భారత్‌పై విధించిన అదనపు 26 శాతం సుంకాలను జులై 9 వరకు తాత్కాలికంగా నిలిపివేసిన నేపథ్యంలో ఈ 90 రోజుల వ్యవధిని ఉపయోగించుకొని చర్చలను ముందుకు తీసుకెళ్లాలని ఇరు దేశాలు భావిస్తున్నాయి. ఇక 10 శాతం బేస్‌లైన్ సుంకం యథాతథంగా కొనసాగుతుంది. విస్తృతమైన వాణిజ్య లోటును తగ్గించేందుకు టారిఫ్ చర్యలు తీసుకున్నట్లు అమెరికా ఏప్రిల్ 2న ప్రకటించిన విషయం తెలిసిందే.

## పట్టణ మెగాస్టార్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో జన్మదిన వారోత్సవాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** పట్టణ మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఆగస్టు 22 చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా అనకాపల్లి పట్టణ మెగాస్టార్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఆగస్టు 15 నుంచి 22 వరకు వారోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అఖిలభారత చిరంజీవి ఫ్యాన్స్ ఉపాధ్యక్షులు గల్లా కొండలరావు తెలియజేశారు. మంగళవారం ప్రముఖ హోటల్లో ప్రముఖ సినీ గేయ రచయిత రామజోగయ్యశాస్త్రి చిరంజీవి జన్మదిన వారోత్సవాల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. వారోత్సవాల్లో భాగంగా ఒక్కొక్క రోజు ఒక్కొక్క సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. పట్టణ చిరంజీవి ఫ్యాన్స్ కమిటీ సభ్యులు శ్రీరామదాసు గోవిందరావు, మళ్ల శ్రీను, కొణతాల శ్రీను, కొమ్మోజి రాజు, బొడ్డేడ శ్రీను, నగిరెడ్డి మధు, ఆకులేట్ సతీష్, కాండ్రేగుల ప్రసాద్, గణేష్ వర్మ, కోయిలాడు గంగాధర్, కోడి పవన్, రామకోటి, కులుకూరి కుమార్, పాల్గొన్నారు.

## ఇవిఎం గొడౌను తనిఖీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** జిల్లా ఎస్.పి. కార్యాలయం ప్రాంగణంలో గల ఇ వి ఎం గొడౌను ను జిల్లా రెవిన్యూ అదికారి మరియు ఉప జిల్లా ఎన్నికల అధికారి వై. సత్యనారాయణరావు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీచేసారు. నెలవారీ తనిఖీలలో భాగంగా ఇవిఎం మెషీన్లను భద్రపరచిన గొడౌను సీళ్లను, సి.సి. కెమెరాలు, అగ్నిమాపక పరికరాలను, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యకమంలో అనకాపల్లి ఇంచార్జి రెవిన్యూ డివిజినల్ అధికారి వై. శ్రీనివాసరావు, ఎలక్షన్ సెక్షను సూపరింటెండెంటు ఎస్.ఎస్.వి. నాయుడు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బి. శ్రీనివాసరావు, బి.జె.పి. ప్రతినిధి పి.నాగేశ్వరరావు, ఆప్ పార్టీ ప్రతినిధి కె.హరినాధబాబు, ఐఎన్ సి ప్రతినిధి కె.వి.సత్యనారాయణ, సి.పి.ఎం.ప్రతినిధి జి.శ్రీరామ్, అగ్నిమాపక, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పుట్టినరోజున సమాజం కోసం పలు సేవా కార్యక్రమాలు

### చేపట్టిన విఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వడ్డీ సత్యారావు



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** విఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వి. సత్యారావు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు వికలాంగులకు, నిరుపేదలకు, అన్నదానం, అలాగే ఆర్. శివరాంపురంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు లు ఎన్ఆర్ఐ హాస్పిటల్ డాక్టర్స్ చే కంటిపరీక్షలు ఈసీజీ, పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

సామాజిక సేవ తో నాడిపట్టి వైద్యం చేయడమే కాదు ఆరోగ్యకర సమాజం కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు కొనసాగుతున్న ఆయన ఆర్ఎంపీ డాక్టర్‌గా వైద్య సేవలు అందిస్తూ సమాజంలో పదిమందికి ఉపయోగపడే పనులు చేస్తున్నారు. విఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుతో అనాథలకు పేదలకు అండగా ఉంటూ పలువురి ఆదర్శంగా నిలుస్తున్నారు. పొట్టిదొరపాలెం గ్రామానికి చెందిన వడ్డి సత్యారావు ఆర్ఎంపి తల్లిదండ్రులు వ్యవసాయ కూలీ పనులు చేస్తూ పదవ తరగతి వరకు చదివించారు. పేదరికం వల్ల తినడానికి తిండి సరిగా ఉండేది కాదు. ఏడో తరగతి చదువుతూ హోటల్లో పనికి వెళ్లారాయన. పదో తరగతి పూర్తయ్యాక చదువు కొనసాగించేందుకు ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో విశాఖ డైయిరి కృషి హాస్పిటల్లో పనికి కుదిరారు. ఆపరేషన్ థియేటర్లో డాక్టర్ కు సహాయకుడిగా చేరారు. అక్కడ ఐదేళ్లు పనిచేశాక బయటకు వచ్చేసి విశాఖపట్నంలో ఎముకల వైద్య నిపుణులు కిరణకుమార్ వద్ద కొన్నాళ్లు పనిచేశారు. ఆయన వద్ద పనిచేస్తూనే ప్రైవేట్ గా డిగ్రీ బీకాం పూర్తి చేశారు. ఆ తర్వాత స్వగ్రామానికి వచ్చేసి ఆర్ఎంపీ డాక్టర్ గా ప్రాక్టీస్ ప్రారంభించారు. చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలకు చిన్నచిన్న వైద్య సేవలు అందిస్తూ సామాజిక సేవకు ఆకర్షితులయ్యారు. తల్లిదండ్రులు ఆశీస్సులతో బాల్యంలో చదువుకునేందుకు పడిన కష్టాలు తిండి లేక పస్తులున్న ఉన్న రోజులు ఎదుటివారికి రాకూడదన్న లక్ష్యంతో తల్లిదండ్రులు ఆశీస్సులతో సేవా కార్యక్రమాలు శ్రీకారం చుట్టారు. పొట్టిదొరపాలెం రామాలయం వద్ద ప్రతి ఆదివారం అన్నదానం చేస్తున్నారు. ఐదేళ్ల కిందట వి ఎస్ ఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేశారు. ట్రస్ట్ పేరుతో వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసి తనతో నడిచే వారికి సభ్యులుగా చేరుస్తున్నారు. ప్రస్తుతం ఈ గ్రూపులో వెయ్యిమంది సభ్యులుగా ఉన్నారు సభ్యులు కుటుంబాల్లో ఏ శుభకార్యమైన వృద్ధాశ్రమంలో అనాధాశ్రమంలో వెళ్లి అక్కడే వేడుకలు నిర్వహిస్తున్నారు. వారి సమక్షంలో కేక్ కోసి మిఠాయిలు పంచుకోవడంతో పాటు భోజనాలు సమకూరుస్తున్నారు. కిడ్నీ, క్యాన్సర్, పక్షవాతంతో బాధపడుతున్న రోగులు తల్లిదండ్రులు లేని చిన్నారులకు ఆర్థిక సహాయం చేస్తున్నారు. ప్రేమ సమాజం వద్ద ఆనాదాశ్రమలు ప్రతివారం వెళ్లి ఉచితంగా వైద్య పరీక్షలు అందిస్తున్నారు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి మందులు ఇస్తున్నారు. రక్తదానంపై అవగాహన కల్పిస్తూ గుండెపోటు పై అవగాహన, పేదప్రజలకు ఉచిత బస్ సౌకర్యం వైద్యసేవలు కల్పిస్తూ అపోహాలను తొలగించేందుకు కృషి చేస్తున్నారు. విజయవాడను బుడమేరు వరద చుట్టుముట్టడంతో వేలాదిమంది నిరాశలయ్యారు. ఆర్ఎంపీ సంఘం పిలుపు మేరకు అక్కడకు వెళ్లి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వి ఎస్ ఆర్ ట్రస్ట్ తరఫున 500 మంది వరద బాధితులకు నిత్యవసర సరుకులు దుప్పట్లు సమకూర్చారు. భీమునిపట్నం - నర్సీపట్నం బిఎన్ రోడ్డు లో కల్వర్ట్ ల వద్ద గోతులను పుడ్పించి ప్రమాద సూచనలను ఏర్పాటు చేశారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి సమరక్షణకు చర్యలు చేపడుతున్నారు. సత్యారావు సేవలను గుర్తించి హైదరాబాదుకు చెందిన ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ ఇటీవల డాక్టరేట్ ప్రధానం చేసింది. అలాగే ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ధ్రువపత్రం అందుకున్నారు. విశాఖపట్నంలో మదర్ తెరిసా సేవా పురస్కారం అందుకున్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com